ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, కాజా సినీవార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఉదయం ...
PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

సంపుటం 60
సంచిక : 166
పుటలు : 4
వెల : 16 పైసలు

మద్రాసు
బుధవారం
19-9-73
THE ANDHRA PATRIKA
Regd. H. No. 506

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

304172
Dept. of Information and Public Relations, Govt. A. P.

అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలని
భూ పాలాల్ & కంపెనీ
అండ్ సన్స్, ఎలక్ట్రికల్ మర్చంట్స్-3.

భారత్, బంగ్లాదేశ్, పాక్‌ల మధ్య ఢిల్లీ ఒప్పందం అమలు ప్రారంభం

"మావగారూ! తమ జీవితంలో మొదటిసారిగా రైలు ప్రయాణం పెట్టుకున్నారు కదా, కాస్త ఆ భీమా పథకం అమలుపెట్టేదాకా మీ ప్రయాణం వాయిదావేసుకోరాదండి!"

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 : ఢిల్లీఒప్పందం ప్రకారం పాకిస్తాన్‌లో చిక్కుకు పోయిన బంగ్లాదేశ్ పౌరులు, బంగ్లాదేశ్‌లో గల పాక్ పౌరులను వారివారి స్వదేశాలకు తరలించే కార్యక్రమం రేపు ప్రారంభం కానున్నదని ఢాకాలో, ఇస్లామాబాద్‌లోనూ, ఢిల్లీలోనూ అధికారరీత్యా నేడు ప్రకటించారు.

మొదటిదశ కార్యక్రమంలో బుధవారంనుండి ప్రారంభమయ్యే యీ తరలింపు కార్యక్రమం సెప్టెంబరు 30 వరకు సాగుతుంది. ఈ కార్యక్రమం ప్రకారం బంగ్లాదేశ్ నుండి 2600 మంది పాక్ పౌరులను, పాకిస్తాన్ నుండి 2000 బంగ్లాదేశ్ పౌరులను పంపించి వేస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగానే భారతలో గల పాక్ యుద్ధ ఖైదీలలో 1680 మందిని సెప్టెంబరు 28, 29 తేదీలలో పాక్‌కు తరలిస్తారని విదేశాంగప్రతినిధి నేడు తెలిపారు.

పాకిస్తాన్ విదేశాంగశాఖలో డైరెక్టర్ జనరల్ నేడు రావల్పిండిలో విలేకరులతో ప్రసంగిస్తూ ఢాకా, లాహోర్‌ల మధ్య నడిపిన విమానాలు 300 నుండి 1200 మందిని తీసుకుని ప్రయాణం చేస్తుంటాయి అని తెలిపారు.

ఢిల్లీ ఒప్పందంప్రకారం1680మందిపాకిస్తాన్ సైనికులు పౌరవిభ్రంతులను మొదటి జట్టుగా సెప్టెంబరు 28, 29 తేదీలలో స్వదేశానికి పంపించనున్నట్లు నేడిచ్చుట అధికారయుతంగా పేర్కొన్నారు.

బంగ్లాదేశ్, పాకిస్తాన్‌ల మధ్య నౌకాయాన ఏర్పాట్లు జరిగేలోగా, ఉభయ పౌరులు మార్పిడికై సమితి శరణార్థుల కమిషనర్ ఏర్పాటు చేసే రెండు విమానాలలో యీ బదలాయింపు జరుగుతుంది.

మొదటి జట్టులో పాకిస్తాన్‌లోని భిన్నాగాలిలు, బంగ్లాదేశ్‌లోని పాక్ పౌరులు, ఇరాక్‌లోని పాక్ ఖయిదీలు వారి వారి స్వదేశాలకు తరలించటం ఏకకాలంలో జరిగే పూర్తి అవుతుందని విదేశీ కార్యాలయ ప్రతినిధి తెలియజేశారు.

భారత్‌లోని ఖయిదీలలో 1680 మందిని రెండు రైళ్లలో వాఘా సరిహద్దుకు తరలిస్తారు.

మొదటి జట్టు నేడే ఢాకా రాక

పాకిస్తాన్‌నుండి బంగ్లాదేశ్‌కు పంపబడే వారిలో మొదటి జట్టులోని 125 మంది బెంగాలీలు రేపు ఆఫ్గన్ విమానంలో ఢాకాకు చేరుకుంటారని ఢాకాలో బంగ్లాదేశ్ పునరావాస శాఖ మంత్రి శ్రీ షరాబ్‌హుస్సేన్ నేడు ధృవీకరించారు. మొదటి జట్టులో పౌరులు పైనికులు వుండగలరని అయన అన్నారు.

ఆఫ్గన్ విమానం తిరిగి వెళ్లేటప్పుడు కొంతమంది పాక్ పౌరులను తీసుకు వెడుతుందని ఆయన తెలిపారు.

— — ౦:౦ — —

హైదరాబాద్ విముక్తి రజతోత్సవం

హైదరాబాదు, సెప్టెంబరు 18 : హైదరాబాద్ విముక్తి రజతోత్సవం విన్న ఇక్కడ హైదరాబాద్ స్వతంత్ర షహీద్ స్మారక సమితి ఆధ్వర్యాన ఒక బహిరంగ సభలో జరుపబడింది.

1948లో ఆదేశోజన సెప్టెంబరు 17—నిజాం సైన్యాలు జనరల్ జె. ఎన్. చౌధురికి లొంగిపోవటం జరిగింది.

ప్రముఖ వి. కె. డి. నాయకుడు, విజాం పాలనకి వ్యతిరేకంగా పోరాడి జెయిలు శిక్షను అనుభవించిన శ్రీ ప్రకాశవీరశాస్త్రి సభకి అధ్యక్షత వహించారు.

ఆ కాలానికి చెందిన వృద్ధ స్వాతంత్ర్య యోధులని ఆ సభలో సన్మానించారు.

పబ్లిక్ గార్డెన్స్‌వద్ద సర్దార్‌పటేల్ విలువెత్తు విగ్రహం నీడను జరిగిన యీ సభలో సర్దార్ పటేల్, సంస్థానాల ఏకీకరణకు ప్రధానంగా హైదరాబాద్ విముక్తి కోసం జరిపిన కృషిని శ్లాఘించారు.

సోషలిస్టు నాయకుడు శ్రీ సీతల్‌సింగ్ అన్కరీ, హైదరాబాద్ సిటీ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ బి. రామదేవ్, తెలంగాణాప్రజా సమితి అధ్యక్షుడు, శ్రీ బి. సత్యనారాయణరెడ్డి, ప్రభృతులు సభలో ప్రసంగాలు చేశారు.

— — ౦:౦ — —

పి. ఎల్. నిధులపై త్వరలో ఒప్పందం

వాషింగ్టన్, సెప్టెంబరు 18 : భారీ మొత్తంలో ఉన్న పి. ఎల్. 480 నిధుల వినియోగం గురించి భారత్ అమెరికాల మధ్య సమగ్రమైన ఒప్పందం ముసాయిదా రూపు తయారు అయింది.

ఆ ఒప్పందానికి అనుబంధంగా ఆనేకఒప్పందాలు కుదరగలవని కూడా తెలుస్తున్నది. 4500 కోట్ల రూపాయలకు పైబడి ఉన్న నిధుల వినియోగానికి యీ ఒప్పందాలు తయారు అయినవి.

భారత్‌లో అమెరికా రాయబారి శ్రీ మొయినిహాన్ లుప్తుడు వాషింగ్టన్‌లోఉన్నారు. ముసాయిదా ఒప్పందంపై ఆయన తమప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు. ఈ అంశాలపై ఆయన అమెరికాలో భారత రాయబారి శ్రీకౌల్‌తో కూడా చర్చలు జరిపారు.

ఉభయదేశాల ప్రతినిధుల మధ్య ఒకటి రెండు సమావేశాలు జరిగిన తరువాత ఈ ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు జరుగుతాయని అనుకుంటున్నారు. అమెరికా కాంగ్రెసు ఆమోదించిన తరువాత యీ ఒప్పందం అమలులోకి రావలసి ఉన్నది.

— — ౦:౦ — —

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 : ఆసియా క్రీడల సమాఖ్యలో చైనా రివిజిక్ చేరికను హర్షిస్తూ భారత ఒలింపిక్ సంఘం కార్యదర్శి శ్రీ ఆశ్వనీకుమార్ ప్రకటించారు. బ్యాంకాక్ సమావేశంలో చైనను చేర్చుకునే నిర్ణయం జరిగింది.

ఇస్మాయిల్ ఢిల్లీ పయనం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 18 : ఆంధ్రప్రదేశ్ రాజకీయ సమస్య పరిష్కారానికి కేంద్ర నాయకులతో జరుగుతున్న చర్చలలో పాల్గొనేందుకు ప్రధాని నివాసాలయం ఆహ్వానాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేటివ్ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నేడు రైలులో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

శ్రీ ఇస్మాయిల్ ఢిల్లీ బయలుదేరి వెళ్లేముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏడాదిగా వున్న రాజకీయ సంక్షోభానికి ఉభయ ప్రాంతాలకు ఆమోదప్రదమైన పరిష్కారం సత్వరంగా కనుగొనడం అవసరమన్నారు.

ఏ పరిష్కార సూత్రమైనా రాష్ట్రపతి పాలన సమయంలో, ముందుగా ప్రజలకు బహిర్గతం చేయాలని, మూడునెలల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయం కేంద్రం ఆలోచించాలని ఆయన అన్నారు.

ప్రజా ప్రభుత్వం వెలకొల్పి, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ సంస్థ నిర్మాణంద్వారా కాంగ్రెస్ పార్టీలో నైతిక బలాన్ని పునరుజ్జీవింప చేయాలని శ్రీ ఇస్మాయిల్ కోరారు.

కేంద్ర, రాష్ట్ర నాయకులు రానున్న సక్షం రోజులలో పరిష్కారం కనుగొని రాజకీయ గందరగోళానికి స్వస్తి చెప్పించగలరన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

— — ౦:౦ — —

శ్రీ లచ్చన్న విజ్ఞప్తి

రాష్ట్రసాధనకు ఉద్యమానికి సన్నద్ధంకండి

శ్రీకాకుళం, సెప్టెంబరు 18 : ఆంధ్రప్రదేశ్ నుఆంధ్ర, తెలంగాణాలుగా విభజించడంలో కేంద్రం విఫలమైనందున ప్రత్యేకమైన ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం సమాయత్తం కావలసిందిగా ప్రజలకు ఇక్కడ జరిగిన బహిరంగ సభలో శ్రీ గొట్టిపాటి లచ్చన్న విజ్ఞప్తి చేశారు.

95 శాతం మంది ఆంధ్ర, తెలంగాణా ప్రాంతంవారు వేరు రాష్ట్రాలను కోరుతున్నారన్నారు. డాక్టరు ఎన్. కృష్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీ జి. స్వామినాయుడు, శ్రీ వ్యారా సుబ్బారావులు ప్రసంగించారు. (వ్య. వి.)



చిలీ తిరుగుబాటులో అమెరికా పాత్ర: మండలిలో క్యూబా విమర్శ

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 18 : గతవారం చిలీలో సాల్వడార్ అలెండీ ప్రభుత్వాన్ని కూలద్రోయడంలో అమెరికా పాత్ర కలదని క్యూబా నిన్నరాత్రి ఆరోపించింది.

క్యూబా అభ్యర్థనపై ఏర్పాటైన మండలి సమావేశంలో క్యూబా రాయబారి రికార్డో ఆల్ఫాన్స మార్టాడుతూ, ఫాసిస్ట్ సైనికవర్గాలు చిలీలో అధికారం చేజిక్కించుకున్నవని, అక్కడ ప్రజలను ఉరితీయడం, చిత్రహింసలు పెట్టడం, అపహరణ వంటివి సాగిస్తున్నవని అన్నారు.

కాస్ట్రో వ్యతిరేకవర్గాలవారు సభకు స్వల్పంగా అంతరాయం కలిగించారు. క్యూబన్ ప్రతినిధి "కుట వై ఖరిని" ఖండించే కరపత్రాలను వారు వెదజల్లారు.

కాంటిలాగోలో క్యూబన్ దవుత్య కార్యాలయంపై జరిగిన దాడి సి. ఐ. ఎ., పెంటాగన్ లోని అమానుషులైన హంతకులు, నిష్ణాతులు సాగించినదని క్యూబన్ ప్రతినిధి ఆరోపించారు.

చిలీ సైనిక ప్రభుత్వం తరపున డాక్టర్ రావుల్ జాన్ మాట్లాడుతూ, క్యూబన్ దవుత్య కార్యాలయం పై సైన్యాలు దాడి జరిపిన వన్న ఆరోపణను క్యూబన్ యుద్ధ విమానం ప్లాయాలార్బా పై చిలీ సైన్యాలు దాడి జరిపిన వన్న ఆరోపణను ఖండించారు.

అమెరికా ప్రతినిధి జాన్‌స్కాని మాట్లాడుతూ క్యూబా ప్రతినిధి డాక్టర్ ఆలార్కాన్ భయోత్పాతాన్ని సృష్టించడంలో నిష్ణాతుడని ఈయన చెప్పే అబద్ధాలకు గాను ఇతన్ని గౌరవించి వదిలి వుంచాలని అన్నారు.

చర్చ సందర్భంలో మండలిలో ఇటీవలి మాసాలలో వినవటువంటి తీవ్రమైన వాదజాలం విన వచ్చింది. అయితే రష్యా, చైనా పెరూలియాన్, సమామనియన్ ప్రతినిధులు మాత్రం స్వల్ప వ్యాఖ్యానాలు మాత్రం చేశారు. చర్చ వేటికి వాయిద పడింది.

— — ౦:౦ — —

ఆర్. టి. సి. సిబ్బంది నిరసన దినోత్సవం

హైదరాబాద్, సెప్టెంబరు 18 : కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం వింబంధ చేస్తున్నందుకుగాను, రాష్ట్రంలో పనిచేసే రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులందరూ ఈ నెల 25వ తేదీన నిరసన దినోత్సవం జరుపుతారని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. పి. రంగారావు నేడిచ్చట ప్రకటించారు.

ధరల పెరుగుదల దృష్ట్యా కనీసభత్యం పెంచాలని, గ్యాట్యుయిటీ చట్టాన్నిఅమలు చేయాలని, ఆప్రెంటిస్‌లుగావున్న కండక్టర్లకు, డ్రయివర్లకు పదివాలలోని వ్యత్యాసాలు చెల్లించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

అక్టోబరు 9, 10, 11 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు జరుప వలసిందని కూడా సంఘ కార్యవర్గం ఉద్యోగులకు విజ్ఞప్తి చేసింది. అప్పటికీ యాజమాన్యం స్పందించకపోతే ప్రత్యక్ష చర్యకు దిగవలసి వస్తుందని శ్రీ రంగారావు హెచ్చరించారు.

— — ౦:౦ — —

జంటనగరాలలో 65 వేల నకిలీ రేషన్ కార్డులు

హైదరాబాద్, సెప్టెంబరు 18 : రాజధానిలో ఇంటింటికి 65 వేల నకిలీ రేషన్ కార్డులు అధికారులకు అప్పగించడం జరిగిందని తెలుస్తున్నది.

కిసింగర్ నియామకానికి సెనేట్ అంగీకారం

వాషింగ్టన్, సెప్టెంబరు 18: వాటర్‌గేట్ వ్యవహారంలో కిసింగర్ పాత్ర, విదేశాంగ మంత్రిగా ఆయన నియామకాన్ని సెనేట్ ధృవపరచడానికి ఆమోదించాలని, ఈ విషయం పరిశీలనకు నిర్వహించిన ఉపసంఘం సేకరించిన దరిమిలా సెనెట్ విదేశీ సంబంధాల సంఘం విదేశాంగమంత్రిగా కిసింగర్ నియామకాన్ని ఆమోదించేందుకు మార్గం సుగమమయింది.

ఖమ్మంలో గ్రామాభివృద్ధి అధికారుల కాలనీ

ఖమ్మం, సెప్టెంబరు 18 : జిల్లా గ్రామాభివృద్ధి అధికారుల కాలనీకి ఎ. పి. రాష్ట్ర గృహనిర్మాణ సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. వి. మోహన్ శంకు స్థాపన గావించారు. ప్రతి గ్రామాభివృద్ధి అధికారికి ఎనిమిదివేల నుండి 12వేల రూపాయిలమేరకు గృహ నిర్మాణ సమాఖ్య ఋణం యిస్తుందన్నారు. యువజన సేవల డైరెక్టర్ శ్రీఆర్. పార్థసారథి అధ్యక్షతవహించారు. అయిదు ఎకరాల నేలలో 55 అల్పాదాయవర్గాల గృహాలు నిర్మిస్తారు.

డాక్టర్లకు తోడ్పడే కొత్త పరికరం తయారీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 : డాక్టర్లకు ఎంతో ఉపకరించే ఒక ఎలక్ట్రానిక్ పరికరాన్ని మద్రాసులోని విజ్ఞానశాస్త్ర పరికరాల కేంద్రసంస్థ ఇంజనీర్లు తయారు చేశారు.

"బ్లడ్ గ్యాస్ మీటర్" అని పిలువబడుతున్న ఈ పని ముట్టు రోగుల రక్తంలో ప్రాణవాయువు, బొగ్గుపులుసువాయువు ఏ పరిమాణంలో ఉన్నాయో ఈ యంత్రం దాదాపు వెంటనే తెలియ జేస్తుంది.

రక్తంలో వున్న 12 రకాల పదార్థాలను అనుకరించి, వాటి పరిమాణాన్ని నిర్ధారణ చేయగల మరొక ఆటోమేటిక్ యంత్రాన్ని కూడా ఈ సంస్థ తయారు చేస్తున్నది.

ఆస్పత్రిలోని సుమారు 500 మంది రోగుల రక్తాన్ని ఈ యంత్రం నిముసిగంటల వ్యవధిలో అనుకరిస్తుంది.

ఇది పూర్తిగా ఆటోమేటిక్ యంత్రమని, ఒకే వ్యక్తి దీనిని నిర్వహించగలుగుతారని విజ్ఞాన శాస్త్ర పరికరాల సంస్థ శాస్త్రవేత్త ఒకరు చెప్పారు.

రక్తంలో వున్న అన్ని రకాల పదార్థాల పరిమాణాన్ని నికాలంలో తెలుసుకోగలుగుటం క్లినికల్ లేబరేటరీలకు అత్యంత ప్రయోజనకరమని భావిస్తున్నారు.

— — ౦:౦ — —

200 బస్తాల అమోనియా స్వాధీనం

శ్రీకాకుళం, సెప్టెంబరు 18 : పర్మిట్ లేకుండా 200 అమోనియా బస్తాలను తరలిస్తున్న లారీని శ్రీకాకుళం సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. వి. అప్పారావు స్వాధీన పరచుకున్నారు. (వ్య.వి.)

మచిలీపట్నం, సెప్టెంబరు 18 : సిండికేట్ బ్యాంకువారు ఈ నెల 24 నుంచి 29వరకు డాక్టర్ల వారోత్సవం జరుపుతారు. డాక్టర్లు సొంతప్రాక్టీసు పెట్టుకొనేదానికి లేదా క్లినిక్ నిర్వహణకు తగిన ఆర్థిక సహాయాన్ని ఈ వారంలో ఈ బ్యాంకు వారు చేస్తారట.

నక్సలిజం వ్యాప్తికి కలెక్టర్ తోడ్పాటు: రాష్ట్రపతికి విజ్ఞప్తిలో వరంగల్లు ప్రముఖుల ఫిర్యాదు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 18 : వరంగల్లు జిల్లాకలెక్టర్ శ్రీ కె. మాధవరావుపై తీవ్రమైన ఆరోపణలు చేస్తూ, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి నిన్న సాయంత్రం వరంగల్లు జిల్లాకు చెందిన బిజిస్లేటర్‌లు, ప్రముఖ పౌరులు శ్రీ ధర్మారెడ్డి ఎం. ఎల్. ఏ. నాయకత్వాన ప్రతినిధివర్గంగావెళ్లి, ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

జిల్లాలో నక్సలిజమును వ్యాప్తి చేయటానికి కలెక్టరు తోడ్పడుతున్నారని ప్రధానంగా ఆరోపించబడింది. కలెక్టరు నక్సలైట్‌లకి సన్నిహిత మిత్రుడనీ, తన కచ్చేరీగదిలో గంటల తరబడి ఎవరో ఒక నక్సలైట్‌తో కలెక్టరు మాట్లాడని రోజంటూ ఉండదనీ విజ్ఞప్తి పత్రంలో వారు ఆరోపించారు.

ప్రతినిధి వర్గంలో మాజీ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి కూడా ఉన్నారు. విజ్ఞప్తిపై సంతకాలు చేసినవారిలో శ్రీయుతులు జె. జనార్దనరెడ్డి, సంతోషచక్రవర్తి, పి. రామబ్రహ్మం, అందరు లెజిస్లేటర్‌లు, మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ బి. హెచ్. నాగభూషణరావు ఉన్నారు.

తీవ్రమైన నీటి సమస్యలు సమస్యలగురించి కూడా ప్రతినిధివర్గం రాష్ట్రపతికి మరొక విజ్ఞప్తిని సమర్పించింది. దిగువమానేరు ప్రాజెక్టుకు రు 16 కోట్లు మంజూరు చేయించాలని అందులో కోరారు.

జిల్లాలో ఏకైక భారీ పరిశ్రమను అయిన ఆజంజాహిమిల్లు, నిటికొరతవలన పాక్షికంగా మూతపడ్డదని వారు పేర్కొన్నారు.

రాష్ట్రపతికి వాణిజ్య పారిశ్రామికమండలి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 18 : ఆహార ధాన్యాల సరఫరా ప్రభుత్వం నిర్వహిస్తున్న సరస ధరల దుకాణాలు, ప్రయివేటు వర్తకులు నడుపుతున్న దుకాణాలద్వారా జరుగుతున్నందున, ఆహార ధాన్యాల వంటిణి మొత్తాన్ని దృష్టిలో పెట్టుకుని పరిస్థితిని సమీక్షించాలని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలి నేడు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఆహార ధాన్యాలలో పెద్ద మొత్తం ప్రభుత్వ సంస్థలచేతులలోకి వెడుతున్నది. ఈ సరుకుని ప్రభుత్వ సంస్థలు ఎలా వుపయోగిస్తున్నాయి అని జాగ్రత్తగా గమనిస్తేనేగాని బలహీన వర్గాలకు అవసరమైన రీతిగా సరఫరా జరగదని గూడా శ్రీ సి. వి. సీతారామస్వామి నాయకత్వాన గల ప్రతినిధివర్గం తమపత్రంలో రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసింది.

ధరల పెరుగుదల రేషన్ దుకాణాలలో ఆహార ధాన్యాల సరఫరా పరిస్థితి మెరుగుపడ్డదనిన ఆవశ్యకతను ఆ వినతి పత్రంలో వివరించారు. రాష్ట్రపతి నిలయంలో ఈ వినతిపత్రం సమర్పించబడింది.

సరస ధరల దుకాణాల పరిస్థితి మెరుగు పర్చటానికి తీసుకొనదగు చర్యలను గురించి యీ వినతి పత్రంలో వివరించారు.

పోయిన సంవత్సరం ఈ మండలి సమర్పించిన వినతి పత్రంలో ధరల పెరుగుదలకు కారణాలుగా (1) ఉత్పత్తి పెరగకుండానే లోటు దారి విధానం అనుసరణ (2) ప్రభుత్వ ఖర్చుపెరుగుదల, (3) ఆర్థిక ప్రగతిలో మందకొడితనం (4) పారిశ్రామిక రంగంలో స్థబ్దత (5) పారిశ్రామిక సంస్థల శక్తిని పూర్తిగా వినియోగించక పోవటం, (6) ప్రభుత్వ ద్రవ్య విధానం, (7) పారిశ్రామిక అశాంతి (8) పారిశ్రామిక విధానం పేర్కొనటం జరిగింది. ఆ వినతి పత్రంలోని అంశాలను ఈసారి తిరిగి రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు.

పై పద్దతులు గత సంవత్సరకాలంలో నిరాటంకంగా కొనసాగటం వేతనే ఇప్పుడు ధరలు పెరిగి సామాన్య మానవుడికి కష్టాలు తెచ్చిపెట్టాయని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

బ్రిటిష్ రాయబార కార్యాలయాలకు "లెటర్ బాంబులు"

లండన్, సెప్టెంబరు 18 : కీన్షాసా, లిస్బన్‌లలోని బ్రిటిష్ రాయబార కార్యాలయాలకు నిన్న రెండు లెటర్ బాంబులు పంపబడినవి.

జైరే రాజధానిలోని కీన్షాసాలో ఈ బాంబుపేలి బ్రిటిష్ భద్రతా విభాగం అధికారి ఒకరు గాయపడ్డారు. కాని లిస్బన్‌లో మాత్రం ముందుగానే ఈ బాంబును కనుగొని పోర్చుగీస్ పోలీసులకు అప్పగించారు.

ఈ రెండు కవరు బాంబులు పారిస్ నుంచి పంపబడినట్టు ఇక్కడ విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

బ్రిటిష్ రాయబార కార్యాలయానికి ఇటీవల కవరు బాంబులు పంపబడిన సంఘటనలలో ఇది మూడవది. గత ఆగస్టు 25వ బ్రిటిస్‌లో పోస్టు చేయబడి వాషింగ్టన్‌లోని బ్రిటిష్ దవుత్య కార్యాలయానికి పంపబడిన ఒక బాంబు పేలి ఒక మహిళ గాయపడింది.

ఆహార ధాన్యాల పంపిణీ పద్ధతిపై సమగ్రపరిశీలన

వారం రోజులలో నిర్ణయం: అర్సు ఆశాభావం

బెంగుళూరు, సెప్టెంబరు 18: మైసూరు రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవటం తగినంతగా కురవటం చేత, ఎచ్చే సీజనులో భారీ మొత్తంలో ఆహార ధాన్యాలు పండగల ఏని తాము ఆశిస్తున్నట్లు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజఅర్సు నేడిచ్చట అన్నారు.

గత వారంలో బిదర్, గుల్బర్గా ప్రాంతంలో వర్షాలు కురవటం చేత ఆ ప్రాంతంలో పంటలు బాగా పండగలవని కూడా ఆయన అన్నారు.

ముఖ్యమంత్రుల సమావేశం చేసిన సూచన ప్రకారం క్వింటాల్ ధాన్యం సేకరణ ధర 70 నుండి 75 రూపాయలకు, సన్న ధాన్యంకు సుమారు 80 రూపాయలను నిర్ణయిస్తూ వారం రోజులలో కేంద్రం ఒక ప్రకటన చేయగలదని కూడా తాము ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు.

యూరప్ ఉమ్మడి మార్కెట్‌తో వ్యాపారం: కామన్వెల్త్ దేశాల కృషి

లండన్, సెప్టెంబరు 18 : యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో జరిపే వ్యవహారాలలో కామన్వెల్త్ దేశాల శ్రేయస్సుకు సమస్యా చర్యలు తీసుకొనాలని యిచ్చట జరుగుతున్న కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశం విజ్ఞప్తి చేసింది.

యూరప్ ఉమ్మడి మార్కెట్‌తో మంచి షరతులకై చర్చలు జరుపటానికి ఓ సంస్థానాన్ని దేయాలని కూడా సూచన చేశారు. కెనడా ప్రతినిధి చేసిన యీ సూచనను యితర దేశాల ప్రతినిధులుకూడాబలపరచారు

రానే బెన్నూరులో అల్లరులు: రైల్వే వాగన్ల లూటీ పోలీస్ స్టేషన్ దగ్గం: కాల్పులలో ఒకని మృతి

బెంగుళూరు, సెప్టెంబరు 18 : హుబ్లికి 150 కిలోమీటర్ల దూరంలో గల రానే బెన్నూరులో దవుర్జన్యానికి దిగిన మూకలపై పోలీసులు నేడు కాల్పులు జరుపగా ఒక వ్యక్తి మరణించినట్లు పోలీసు కమిషనర్ తెలియజేశారు.

అంతకు ముందు 500 మంది మూకలు రైల్వేవాగన్లలోని బొగ్గును లూటీ చేశారనీ, పోలీసు కేంద్రంపై రాళ్ల వేసి రికార్డులుతగులబెట్టారనీ ఆయన చెప్పారు.

పోలీసులు లాఠీఛార్జీ జరిపి, బాష్పవాయువు ప్రయోగించి, ప్రయోజనం లేక పోగా కాల్పులు జరిపారని ఆయన అన్నారు.

విద్యార్థుల అల్లరులు

హుబ్లి, సెప్టెంబరు 18: రానేబెన్నూర్ స్టేషన్‌లో నేటి ఉదయం విద్యార్థులు ఒక గూడ్సు రైలులోని రెండు వాగన్లు లూటీ చేశారు.

హాన్ సంఘటనలకు నిరసన ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులు నేటి ఉదయం రైల్వే స్టేషన్‌కు వెళ్ళి గూడ్సు షెడ్—పార్సెల్ ఆఫీసు, వెళ్ళి సామానులను బయటకు లాగి తగులబెట్టారు. వారు ఆర్. పి. ఎస్. కానిస్టేబిల్ పై రాళ్లు విసరగా ఆతడు స్పృహతప్పి పడిపోయాడు.

ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సును కూడా విద్యార్థులు తగులబెట్టారు. విద్యార్థులు రానేబెన్నూరు పోలీసుస్టేషన్ పై దాడి జరిపినప్పుడు అక్కడ పలువురు పోలీసులు గాయపడ్డారు.

అల్లర్లు జరిగిన ప్రాంతానికి ఛార్జీ పోలీసు సూపరింటెండెంటు హనగాటేగా వెళ్లారు. రానేబెన్నూరు హుబ్లికి 150 కిలోమీటర్ల దూరంలో వున్నది. అక్కడ పరిస్థితి ఉద్రిక్తతతోవున్నది. అటువైపువెళ్లే ప్రయాణికుల రైళ్లను క్రమబద్ధం చేస్తున్నారు.

పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం రానేబెన్నూర్‌లో పోలీసులు 8 రౌండ్లు కాల్పులు జరిపారు.

అల్లర్లకు దిగినవారిలో ఒకవర్గం వారు ఆహారధాన్యాల వాగన్లకు నిప్పు పెట్టినట్లు 10 వేల రూపాయల సరుకు అగ్ని పాలైనట్లు తెలుస్తున్నది. మూకలు ఆ పట్టణంలోగల జనతాబజారును కూడా లూటీ చేయాలని ప్రయత్నించారు గాని పోలీసులు సకాలంలో చర్యలు తీసుకొనటం వలన వారి ప్రయత్నం విఫలమైంది.

యుంబాంకా, హుడ్లలలో కూడా విద్యార్థులు శకటాలపై రాళ్లు రువ్వారని తెలుస్తున్నది. పై సంఘటనలు మినహా రాష్ట్రమంతటా ప్రశాంత పరిస్థితి నెలకొని వున్నది.

కిసింగర్ నియామకానికి సెనేట్ అంగీకారం

వాషింగ్టన్, సెప్టెంబరు 18: వాటర్‌గేట్ వ్యవహారంలో కిసింగర్ పాత్ర, విదేశాంగ మంత్రిగా ఆయన నియామకాన్ని సెనేట్ ధృవపరచడానికి ఆమోదించాలని, ఈ విషయం పరిశీలనకు నిర్వహించిన ఉపసంఘం సేకరించిన దరిమిలా సెనెట్ విదేశీ సంబంధాల సంఘం విదేశాంగమంత్రిగా కిసింగర్ నియామకాన్ని ఆమోదించేందుకు మార్గం సుగమమయింది.

రాజస్థాన్ వరదల్లో 200 మంది మృతి; రు.80 కోట్ల పంట నష్టం

జైపూరు, సెప్టెంబరు 18 : వరదల మూలంగా రాజస్థాన్‌లో ఖరీఫ్‌పంటలకు సుమారు రు. 80 కోట్లు మేరకు నష్టం వాటిల్లినట్లు తొలివార్తలు తెల్పుతున్నాయి.

వరదలవల్ల ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, నీటి పారుదల వనరులు, రోడ్లు కూడా బాగా దెబ్బతిన్నాయి. సుమారు లక్ష 50 వేల ఇళ్లు తెల్పతిన్నారుని అంచనా వేయబడింది.

రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో వరదలవల్ల నైతేనేమి, అల్లకల్లోలడంవల్లనైతేనేమి 200 మంది పైగా జనం ప్రాణాలు కోల్పోయారు.

మొత్తం 26 జిల్లాలలో 14 జిల్లాలు వరద తాకిడికి లోనయ్యాయి.

వరద బాధితులకు తక్షణ సహాయం అభివృద్ధి పేందుకు తాత్కాలిక ప్రాతిపదికపై రు. 3 కోట్లు మంజూరు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్లు తెలిసింది.

తెలుగు చలనచిత్రలోకం గర్వించతగిన భారీ చిత్రం!
కృష్ణ చిత్రాలయం
దేవుడు చేసిన మనుషులు
"గోప్యమంటివాతే నమ్మా! ముక్కుమీద కోపమే కాని మనసులో కపటం లేదు! డబ్బుకోసం మానుషాన్ని చంపుకొనే ఈ రోజుల్లో... నువ్వు నీతి కోసం డబ్బునే కాలదన్నావు!"
కథ-మాటలు జి. హనుమంతరావు
దర్శకత్వం: విరాజు చంద్రరావు
నిర్మాత: జి. రాజశేఖరగిరిరావు
ఆంధ్ర, తారక రామ లిమిటెడ్

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. భాద్రపద బ. సప్తమి:
1973వ సం. సెప్టెంబర్ 19 బుధవారం
బుధ: బ. సప్తమి : ఉ. 10.42, మృగశిర రా. 3.47, వర్జ్యం: ఉ. 10.22 మొదలు 11.53 వరకు.

1973వ సం. సెప్టెంబర్ 20 గురువారం:
గురు: బ. అష్టమి : ఉ. 8.38, ఆర్ద్ర : రా. 2.26, వర్జ్యం : మ. 11.43 మొదలు 1.13 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరుశేయని యొనరించిన
పరువర యుత్రేయము తన పనంబునకుం దా
రొరులకు నవి పేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల జెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్రమాదినామ సం. భాద్రపద బ. సప్తమి
బుధవారం

మద్రాసు విజయవాడ రైల్వే విద్యుదీకరణస్థితి

---:o:---

మద్రాసు విజయవాడల మధ్య రైలు మార్గాన్ని విద్యుదీకరణం చేసే ప్రాజెక్టువని విధులకోతవల్ల ఆలస్యం కావచ్చునన్న వార్త ఆందోళన కరంగా ఉన్నది. ఏన్నోఏళ్ల పాటు ఆలోచనలు సాగిన తర్వాత గాని ఈ ప్రాజెక్టు మంజూరు కాలేదు. తీరా ప్రాజెక్టు మంజూరైన తరువాత ప్రాజెక్టు ప్రధాన కార్యాలయాన్ని విక్కడ నెలకొల్పాలనే విషయమై మీమాంస తలెత్తింది. ఆంధ్రప్రజల ఆందోళన ఫలితంగా ప్రధానకార్యాలయం చివరకు విజయవాడలోనే నెలకొల్పబడింది. ఎట్టకేలకు ప్రాజెక్టు కార్యక్రమంతమలు ప్రారంభమయ్యే సరికి-ప్రధాన కార్యాలయం విభజన,విధులకోత ఎదురవుతున్నాయి.

1972 జూన్‌లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగేప్పుడు 1976 మార్చికల్లా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాని పనిమాత్రం ఆ లక్ష్యానికి తగినట్టుగా సాగడంలేదు. 1973 74 లో ఈ ప్రాజెక్టు పనులకు రు. 5 కోట్లు ఇమ్మని దక్షిణ మధ్యరైల్వే కోరగా రు1 6కోట్లు మాత్రమే ఇచ్చారని,1974 75 లో రు 1 కోట్లు అనవరమని అడగ్గా రు 3½ కోట్లతోనే సరి పెట్టుకోమన్నారని తెలియవచ్చింది. సుమారు రు 50కోట్ల వ్యయంతో నిర్మాణం కావలసిన ఈ విద్యుదీకరణపథకం ఇలానత్తనడకగా సాగితే ఎంతకాలానికిపూర్తవుతుందోచెప్పలేము. పైగా ఈ పథకాన్ని ఒక్కసారిగా కాక దశల వారీగా అనులు జరపాలన్నఆలోచనజరుగుతున్నట్లు తెలుస్తున్నది. గూడూరు నుంచి మద్రాసు వరకు ఈ విద్యుదీకరణ నిర్వహణను తమకు ఒప్పగించాలని దక్షిణరైల్వే పట్టుబడుతున్నట్లు కూడా తెలుస్తున్నది. వీటన్నింటి వల్ల ఈ పథకం అమలు మరింత ఆలస్యమై ఈ లోగా దరల పెరుగుదల వల్ల ఖర్చులు కూడా పెరిగే ప్రమాదం ఉంటుంది.

నాలుగవ ప్రణాళికలో 1679 కిలో మీటర్ల మేర రైల్వేల విద్యుదీకరణకు, రైల్వే బోర్డు మంజూరు చేసిన పథకాలలో మద్రాసు విజయవాడ విద్యుదీకరణ పథకం ఐదవది. తలమ్మా నాలుగు విరార్- నబర్మతి, వాల్తేరు-కిరండల్ పన్స్కురా,కాల్డియా తుండ్ల ఢిల్లీ విద్యుదీకరణ పథకాలునిర్ణీత కార్యక్రమం ప్రకారం అమలు జరుగుతుండగా ఒక విజయవాడ మద్రాసు విద్యుదీకరణ పథకానికే అడుగడుగునా ఈ ప్రతిబంధకాలు ఎందుకు ఎదురవుతున్నవో, నిధుల కోత కూడా దీనికే ఎందుకు వర్తింపజేస్తున్నారో అర్థంకాదు.

మద్రాసు—విజయవాడసెక్షన్‌లో నానాటికి పెరుగుతున్న రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ విద్యుద్దీకరణ పథకాన్ని, ఒక ముఖ్యమైన కార్యక్రమంగా చేపట్టారు. నాలుగవ ప్రణాళిక కన్నా 5 వ ప్రణాళిక లక్ష్యాలు ఎక్కువేగనుక రవాణారద్దీ మరింతగా పెరుగుతుందేగాని తగ్గదు. కాగా, ఈ పథకాన్ని త్వరగా పూర్తి చేయడం అవసరమని వేరే చెప్పనవసరం లేదు.

కేంద్ర ప్రభుత్వం వ్యయంలో పొదుపు సాధించాలని పెట్టుకున్నందున అందులో భాగంగానే రైల్వే బోర్డు దక్షిణ మధ్యరైల్వేకు కేటాయించిన నిధులకు కోత పెట్టినట్లు చెబుతున్నారు. వ్యయ కర్తనంలో కూడా విచక్షణ చూపాలి. అతి ముఖ్యమనుకున్న ఈ ప్రాజెక్టు విషయంలో ప్రాథమిక పనులు పూర్తి అయి, కొన్నిలక్షలరూపాయల విలువగల సామాగ్రికి అర్థరుణిచ్చి, సిమెంటు ఉక్కు కోటాలు కూడా పొంది కార్యక్రమం అమలుకు సిద్ధంగా ఉన్న దశలలో పని ముందుకు సాగకుండా నిధులకోతతో బందం వేయడం అవసవ్యపు పొదుపే అవుతుంది.

ఫకుద్దీన్, షిండే రాజీనామా చేయాలి

వండ రాజేశ్వరరావు ప్రకటన

న్యూఢిల్లీ సెప్టెంబరు 18 : బియ్యం టోకు వాణిజ్యం స్వాధీనం విషయంలో కాంగ్రెస్ పార్టీలోను వెలుపల గల "భూస్వాములు అక్రమ నిల్వదారుల ముఠాలు "ఎ. ఐ. పి. సి. లోంగిపోయిందని మితవాద కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు నిన్న విమర్శించారు.

విధానం విషయంలో వెనుకంజ లేదని ప్రధాని, యితర కాంగ్రెసు వాయకులు చేస్తున్న వాదం కేవలం "కళ్లనీళ్లు తుడవడానికి చెప్పే మాటల"ని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రపతిపాలన అమలులో ఉన్న ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల ప్రభుత్వాలు బియ్యం వాణిజ్యం స్వాధీనాన్ని వ్యతిరేకించడాన్ని బట్టి కేంద్ర ప్రభుత్వమే ఈ పథకానికి వ్యతిరేకంగా ఉన్నదని నిస్సందేహంగా రూజువు అవుతున్నదని ఆయన ఆరోపించారు.

ఈ పథకాన్ని కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ విచిన్నం చేసిందని చెబుతూ "భూస్వాములు, అక్రమ నిల్వదారుల ప్రయోజనాల సముద్ధరణకు తొలి నుంచి కృషి చేసిన "వ్యవసాయ మంత్రి, వ్యవసాయశాఖ సహాయ మంత్రి పదవుల నుంచి తప్పుకోవాలని ఆయన కోరారు.

మాఊరి సమస్య

3 గోడల మరుగుదొడ్డి

(10రూ. లుబహుమతిపొందినలేఖ)

మా వూరి సమితివారు మరుగుదొడ్డికి 3 గోడలే కట్టించి, 4 వ గోడకు డబ్బు లేదన్నారు. స్త్రీలకు ఇబ్బందిగా వుంది.

బాలాంత్రపు గోపాలకృష్ణమూర్తి, రామకృష్ణమూర్తి కుమారుడు, పులుగుర్త, పయా వెల్లూరు, రామచంద్రపురం తాలూ. గో. జి.

జూదరుల నిలయం

మా వూరి గ్రంథాలయంలో పుస్తకాలు, రేడియో ఉన్నాయి. కాని వీని ఉపయోగాన్ని ప్రజలకు అందించువారు లేరు. ప్రస్తుతం ఇది బిచ్చగాళ్ళకు, జూదరులకు నిలయంగా వుంటున్నది.

టి. చంద్రశ్రీ, మెల్లం పూడి, పోగుం. జి.

వాళ్లకు ఆయుధాల సప్లయిపై ఆంక్షలు రద్దుకావు: అమెరికా విదేశాంగ శాఖ అధికారులవెల్లడి

వాషింగ్టన్, సెప్టెంబరు 18 : పాకిస్తాన్‌కు ఆయుధసరఫరాలపై పాక్షికంగా విధించిన ఆంక్షలను తొలగించడానికి అమెరికా నిరాకరించగలదని, పాకిస్తాన్ ప్రధాన మంత్రి శ్రీ జుల్‌ఫికర్ అలీ భుట్టో అధ్యక్షుడు శ్రీ నిక్సన్‌తోజరుపనున్నసమావేశంలో ఈవిషయం చర్చకు వచ్చినప్పుడు అమెరికా తన వైఖరిని స్పష్టం చేయగలదని విదేశాంగశాఖ అధికారులు నిన్న చెప్పారు.

ఆయుధాల విషయంలో తప్ప, వైట్ హౌస్‌లో వారు ఉభయులు జరుపనున్న రెండు రోజుల చర్చలలో ప్రస్తావనకు రాగల మిగతా అన్ని విషయాలలోనూ ఏకీభావం ఉన్నట్లు తెలిసింది.

ఈ అధినాయక సమావేశం రెండు దేశాల మధ్య కల సన్నిహిత సంబంధాలకు ఒక ప్రదర్శనవంటిదని అమెరికా అధికారులు చెప్పారు.

అమెరికా, పాకిస్తాన్‌లు చాలాకాలంగా మిత్ర దేశాలుగా ఉన్నాయి. 1971 లో భారత—పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధం జరిగినప్పుడు నిక్సన్ ప్రభుత్వం పాకిస్తాన్ పక్షం వహించింది.

వచ్చేవారం నైరోబీలో ప్రపంచబ్యాంకు—ద్రవ్యనిధి సమావేశం

నైరోబీ, సెప్టెంబరు 18 : ఆర్థిక, అభివృద్ధి విషయాలను గూర్చి చర్చించేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి,ప్రపంచ బ్యాంకులలో ప్రాతినిధ్యంకల 125 దేశాలకు చెందిన ఆర్థిక మంత్రులు, ఆర్థిక నిపుణులు వచ్చేవారంలో ఇక్కడ సమావేశమవుతారు. ఆఫ్రికా ఖండంలో ఇలాంటి సమావేశం ఏర్పాటు కావడం ఇదే ప్రథమం.

నైరోబీలో ఇటీవల నిర్మించబడిన కెన్యాట్టా సమావేశ మందిరంలో జరుగనున్న ఈ సమావేశం నూతన అంతర్జాతీయ ద్రవ్య నిర్మాణానికి జరిగిన కృషి ప్రగతిని పరిశీలిస్తుంది.

భవిష్యత్తు ద్రవ్య వ్యవస్థ విషయంలో అందరికీ అంగీకారయోగ్యమైన ముసాయిదాను తయారు చేయడానికి వివిధ స్థాయిలోనూ, మంత్రుల స్థాయిలోనూ సంవత్సరమంతా కొనసాగిన ప్రయత్నాలు అట్టే ముందుకు సాగలేదు. వర్తమాన దేశాలను దెబ్బతీసిన ప్రపంచ వ్యాప్త ద్రవ్యోల్బణం దుష్ప్రభావాలను గూర్చి ద్రవ్యనిధి సమావేశంలో సమగ్రమైన చర్చ జరుగుతుంది.

ఈ వారంలో బీహార్ మంత్రివర్గ విస్తరణ

పాట్నా, సెప్టెంబరు 18 : బీహార్ మంత్రివర్గాన్ని ఈ వారంలో విస్తరించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ నేడు న్యూఢిల్లీ నుంచి ఇక్కడకు తిరిగి రాగానే తెల్పారు.

శ్రీ గఫూర్ రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్ మిశ్రాతో కలసి విమానంలో ఇక్కడకు వచ్చారు. 25 మంది సహాయ మంత్రుల పేర్లు గల జాబితానొకటి కాంగ్రెసు అధ్యక్షుడు డా: ఎస్. డి. శర్మకు తాము అందజేసినట్లు స్థానిక పత్రికలలో వెలువడిన వార్తను శ్రీ గఫూర్ ఖండించారు.

మంత్రుల సంఖ్య 37 లేదా 39 కి పరిమితం చేయాలన్న నియమమేమీలేదని శ్రీ గఫూర్ తెల్పారు.

మళ్లీ ఇప్పట్లో తాము న్యూఢిల్లీ వెళ్ళదలచలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

సుప్రీంకోర్టుకు మరొక న్యాయమూర్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 : న్యాయమూర్తి శ్రీ ఆర్. ఎస్. సర్కారియా నిన్న సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తిగా పదవీ స్వీకార ప్రమాణం చేశారు.

శ్రీ సర్కారియా నియామకంతో సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తుల సంఖ్య 14 కి పెరిగింది.

బాగ్మతి వందవల్ల 250 గ్రామాలు జలమయం

పాట్నా, సెప్టెంబరు 18 : పరివాహక ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల మూలంగా బాగ్మతినది వరద నీటి మట్టం నిన్న ప్రమాదకర స్థాయిని దాటింది. నీతార్హి జిల్లాలో సుమారు 250 గ్రామాలు జలమయ మయ్యాయి. సుమారు లక్షన్నర మంది జనం కష్ట నష్టాలపాలయ్యారు. దాదాపు 20 వేల ఎకరాల పరిటేలు పరదపాలయ్యాయి.

లెవీ ధాన్యం వసూలులో ఉద్యోగుల వైఖరి: బందరు ప్రాంతం రైతుల నిరసన

బందరు, సెప్టెంబరు 18: గత ఏడాది ఎర్లీదాన్యాలల్లో బందరు, బందరు పరిసర ప్రాంతం రైతులు 95 శాతం నష్టపోయారని ఈ ప్రాంతములోని భూముల పరిస్థితి వాతావరణ స్థితి గతులు ఏ విధంగా ఎర్లీ దాన్యాలు అనుకూలం, అనువైనది కాదని, పూర్వం మాదిరి ఫిబ్రవరి మాసారంభంలో సాగయే దాన్యా సాగుకు మాత్రమే నీటివసతి ప్రాంతం గాన, సాగుకు వీలుగా నీటిసరఫరా అడితర సౌకర్యాలు సమకూర్చుమని ఈ విషయం ప్రకటన చేయాల్సిందిగా జిల్లా అధికారులను కోరుతూ బందరు,బందరు పరిసర ప్రాంత రైతులు నిన్న కాంగ్రెసు భవనంలో జరిపిన సభలో తీర్మానించారు.

శ్రీ ఆరెవు వెంకటనరసింహారావు అధ్యక్షత వహించారు. పై విధంగా ప్రకటన చేస్తూ ఎరువులు, క్రిమి సంహారక మందులు జనవరి నెల నాటికి సులువైన పద్ధతిలో సరిఫరా చేయాలని సొసైటీలలో ఎరువుల సరఫరాలో అధికారుల ప్రయత్నాలు విపరీతమైనందులకు సమావేశం విచారం వ్యక్తం చేస్తూ, మిత్రసంఘాలు ఎరువులు స్వేచ్ఛా మార్కెటు ద్వారాను సక్రమంగా సరఫరా చేసేందుకు యిప్పటి నుండే గట్టి పథకాలు రూపొందించాల్సిందిగా ప్రభుత్వాన్ని అర్థించారు.

ఎరువుల సరఫరాలో కుల, మత, వర్గ వివక్షత లేకుండా సాగు చేసే ప్రతి రైతుకు వ్యవసాయ శాఖ అధికారులు నిర్ణయించిన పద్ధతి ప్రకారం భూములకు కావలసిన ఎరువులు సరఫరా చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలని ప్రభుత్వానికి సూచించారు.

ప్రతి రైతుకు నెంటనే గ్రామాధికారులతో పూరింపు చేయించి పాస్‌పుస్తకాలు జారీ చేయాలని, ఈ పుస్తకాల ఆధారంగా ఎరువులు ఆందోళగు చూడాలని రాబి పంట కాలంలో సాగయ్యే భూములన్నింటికి నీటి సరఫరా పుష్కలంగా ఆందోళగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

లెవీ ధాన్యం వసూళ్లలో రైతుల పట్ల అధికారులు ఏవిధమైన వైఖరి, జులుంకు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ యిక ముందైనా రైతుల పట్ల ఉద్యోగులు సుర్యాదగా ప్రవర్తించేలాగు ఆదేశాలు ప్రభుత్వం యివ్వాల్సిందిగా ఈ సభలో కోరారు.

1977 లోగా ఆగ్నేయాసియా నుంచి మశూచి నిర్మూలన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: 1977 లోగాభారత్, బంగ్లాదేశ్‌ల నుంచి యావత్తు ఆగ్నేయ ఆసియా నుంచి మశూచిని నిర్మూలించేందుకు ప్రపంచఆరోగ్య సంస్థ అత్యవసర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ డా: మాహ్లర్ నిన్న తెల్పారు.

మశూచి నిర్మూలనకై ప్రపంచఆరోగ్య సంస్థ మనుష్య సంపదను, వాహనాలను, టీకాలమందును, ఇతర సాధన సంపత్తిని ఏ మేరకైనా సరే వినియోగించ గలదని ఆయన పత్రికా విలేఖరుల గోష్ఠిలో చెప్పారు. "ఆగ్నేయ ఆసియాలో మశూచి ఉన్నంతకాలం యావత్తు ప్రపంచానికి దానిబెడద తప్పదు మశూచి కేసులు 80 శాతం భారత దేశం నుంచే వినవస్తున్నాయి"అని కూడా ఆయన అన్నారు.

భారత, బంగ్లాదేశ్‌లలో మశూచియా తిరిగి తలఎత్తుతూండటాన్ని ప్రస్తావించి, మశూచియా నిర్మూలన కార్యక్రమం మొత్తం మీద క్లిష్టతంగిందని డా: మాహ్లర్ చెప్పారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణుల ఉపసంహరణ ఇందుకు ఎంతమాత్రం కారణం కాదని కూడా ఆయన అన్నారు.

మద్రాసు, సెప్టెంబరు 18 లండాయి—మద్రాసు మధ్య ప్రయాణికుల రద్దీ దృష్ట్యా అదనపు విమాన సర్వీసులు ఏర్పాటు చేశారు. షోలాపూర్ డివిజన్‌లో రైల్వే సమ్మెవల్ల ఈ రద్దీ ఏర్పడింది.

చిలీలో 5200 మంది పౌరులపై సైనిక విచారణ

శాంటియాగో, సెప్టెంబరు 18 : గత వారం చిలీలో సైనికులు అధికారం హస్తగతం చేసుకున్న సందర్భంలో నిర్బంధించబడిన 5200 మంది పౌరులను సైనిక న్యాయస్థానంలో విచారించడం జరుగుతుందని సీనియర్ అధికారవర్గాల వారు నేడిక్కడ చెప్పారు.

యుద్ధకాలపు సైనిక శాసనాల కింద వారిపై విచారణ జరుగుతుంది.

మాజీ అధ్యక్షుడు సాల్వెడార్ అలెండీ మద్దతుదారులు 4 వేల మంది తమ నిర్బంధంలో కలరని ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

చిలీ సంఘటనలపై వాల్డ్‌హెమ్ విచారం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 18: చిలీలో సంభవించిన పరిణామాలు విషాదకరమైనవని, అందరినీ కలించివేసినవని సమితి ప్రధాన కార్యదర్శి వాల్డ్‌హెమ్ చెప్పారు. అయితే తాను వ్యక్తిగతంగా ఈ విషయంలో జోక్యం చేసుకోవాలన్న అభిలాషను ఆయన సూచించలేదు.

అలెండీ భార్య సమితి తోడ్పాటుకు చేసిన విజ్ఞప్తిని పరిశీలించవలసినది సమితి సర్వప్రతినిధి సభ అని, ఇంతకంటే తాను చెప్పేది ఏమీలేదని ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికాలో ప్రమాద పరిస్థితి: సమితి ప్రధాన కార్యదర్శి హెచ్చరిక

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 18: దక్షిణాఫ్రికాలో పరిస్థితి చాలా ప్రమాదంగా వున్నదని, సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్ట్‌వాల్డ్‌హెమ్ నిన్న ఇక్కడ పత్రికావిలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

అక్కడ పరిస్థితిని మెరుగు పరచేందుకు కృషి చేయవలసిన బాధ్యత సమితికి కలదని కాని దక్షిణాఫ్రికాలో ఇటీవలి పరిణామాలు దోహదకరంగా లేవని, సమితి ఉప సంఘం ఈ సంఘటనలపై ప్రపంచ సంస్థకు నివేదించిందని ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికా సమస్యపై తను రెండు సమావేశాలు జరిపానని, రొడీషియాతో తన సరిహద్దు మూసివేత వల్ల ఏర్పడిన ఇబ్బందుల పరిష్కారానికి జాంబియాకు తోడ్పడడానికి ఐక్యరాజ్యసమితి చర్యలు తీసుకుంటున్నదని వాల్డ్‌హెమ్ తెలిపారు.

పశ్చిమాసియా సమస్యపై మళ్లీ అరబ్, ఇజ్రేల్‌లతో చర్చ: వాల్డ్‌హెమ్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 18 : పశ్చిమాసియా సంక్షోభంపై ప్రతిష్టంభనను తొలగించటానికై అరబ్,ఇజ్రేల్ విదేశాంగ మంత్రులతో చర్చల ద్వారా మాతు కృషిని తాను ప్రారంభించగలనని సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుర్ట్‌వాల్డ్‌హెమ్ నిన్న చెప్పారు.

సమితి సర్వప్రతినిధి సభ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చే అరబ్, ఇజ్రేల్ మంత్రులతో తాను ఈ చర్చలు కొనసాగించగలనని ఆయన చెప్పారు. పశ్చిమాసియా సంక్షోభంపై సమితి ప్రత్యేక ప్రతినిధి గున్నార్ జారింగ్ కూడా ఇక్కడకు వచ్చి ఈ చర్చలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

సర్వప్రతినిధి సభ సమావేశం సందర్భంలో తాను అమెరికా, ఫ్రాన్సు, రష్యా, చైనాల విదేశాంగ మంత్రులతో విందు సమావేశంలో చర్చలు జరుపగలనని డాక్టర్ వాల్డ్‌హెమ్ చెప్పడంచారు.

ఉభయ కొరియాలు, ఉభయ వియత్నాంలు సమితి సర్వప్రతినిధి సభలో ప్రస్తుత మావేశంలో చేర్చుకొనబడే అవకాశాలు అంతగా కనిపించడం లేదని ఆయన అన్నారు.

వేర్పాటువాద కాంగ్రెసు నాయకుల వైఖరి : జానకిరాం విమర్శ

విజయవాడ, సెప్టెంబరు 18: ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటువాదులు ఒత్తిడికి లొంగిపోయి సమైక్యతకై కేంద్రం చేస్తున్న ప్రతిపాదనలను అంగీకరించారని ఆంధ్రసేవ వ్యవస్థాపకుడు శ్రీ నూదల జానకిరాం నేడు హెచ్చరించారు.

ఆయన నేడు ఒక పత్రికా ప్రకటన చేస్తూ రాష్ట్ర సమస్యకు వేర్పాటు ఒకటే పరిష్కారమని అన్నారు.

స్వరన్‌సింగ్ వాషింగ్టన్ యాత్ర

వాషింగ్టన్, సెప్టెంబరు 18 : ఐక్యరాజ్య సమితి 25వ సమావేశాలకు భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించటానికి భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ న్యూయార్క్ వెళ్లనున్నారు. అక్కడి నుండి అక్టోబరు మొదటివారంలో వాషింగ్టన్‌కు వెళ్లగలరని తెలుస్తున్నది.

సుందరకాండ

యామినీపాల పద్మనాభస్వామి

35 వ సర్గ

చింతాం జగ్ము: పువర్రీవాం:
త్వద్దర్శన సముత్సుకా:
అధాహం పర శైన్యస్య
సాగరం ప్రేక్ష్య పీడత: 69
వ్యవధూయం భయం తీవ్రం
యోజనానాం శతం ప్లుత:
లంకా చాపి మయారాత్రౌ
ప్రవిష్టా రాక్షసాకులా 70

సముద్ర తీరాన కూర్చుని సముద్రాన్ని చూశారు. ఆకాశమంత ఎత్తునఉప్పొంగుతున్న అలలనూ, ఎడ తెగనిఘోషతో గభీరంగా ఉన్న సముద్ర జలాన్నీచూడగానే, అందరూ నిరాశతో వెల్ల, మొగాలతో, వీడువు కళ్లతో, ఏమిచెయ్యాలో పాలు పోక బితుకూబితుకూ మంటూ కూర్చున్నారు. నేను వారికి ధైర్యం చెప్పి నూరు యోజనాల సముద్రాన్ని పూర్యాస్తమానం అయేసరికి దాటి లీకటి పడే వరకూ యీవలి గట్టున ఉండకొండపై తిరుగుతూ రాత్రి సమయంలో యీ లంక, లోప్రవేశించాను. భయంకరాకారులైన రాక్షస వీరులతో నిండిన లంక ఎవ్వరికీ తేలి చూడ రావిదే.

రావణశ్చ మయాదృష్ట
స్త్వంచ శోక నిపీడితా
ఏతత్తే సర్వ మాఖ్యాతం
యుధి వృత్త మనిందిత ! 71

పూజ్యురాలా! నేను లంకలో ప్రవేశించి రావణుణ్ని, శోకమూర్తివై ఉన్న నిన్నూ చూశాను. ఇదంతా జరిగినది జరిగినట్టు చెప్పాను. ఇందులో అతిశయోక్తి లేదు. అసత్యమూ లేదు.

అభిభాషస్వ మాం దేవి!
దూతో దాశరదే రహం
తన్మాం రామకృతోద్యోగం
తన్నిమిత్త మిహా గతమ్ 72
సుగ్రీవ సచివందేవి.
బుద్ధ్యస్వ పవనాత్మజం

రామ కార్యసాధన కోసమని సుగ్రీవుని ఆజ్ఞ ప్రకారం నిన్ను వెదకి, దర్శించి రామాదుల క్షేమ సమాచారాలు నీకు విన్నవించడానికి దూతగ వచ్చిన వాడను. నేను వాయు పుత్రుడను. ఇకనైనా నన్ను రాముని, దూతగానూ, సుగ్రీవుని మంత్రిగానూ, నమ్మి నిస్సందేహంగా నాతో మాటాడు తల్లీ!

కుశలీ తవకాకుత్స్థ:
సర్వ శస్త్రభృతాం వర: 73
గురో రాజ్ఞశ్చ యుక్తో
లక్ష్మణ శ్శుభ లక్షణ:

ధనుర్వేదం క్షేమం చేసుకున్న వారిలో అగ్ర గణ్యుడైన దేవుడు రాముడున్నాడన్నను సేవించడమే జీవితానికి చరితార్థతగా, భావించి అనుసరించిన శుభశీలుడు, నీ మరది లక్ష్మణుడున్నూ క్షేమంగా ఉన్నారు.

తవ్య వీర్యవతో దేవి!
భర్తు స్తవహితే రత: 74

అహమేకస్తు సంప్రాప్త
స్సుగ్రీవ వచనా దిహ
వీరాధి వీరుడైన నీ పతి క్షేమాన్నికోరి సుగ్రీవుని ఆజ్ఞ ప్రకారం నేనొక్కడనే యిక్కడకు వచ్చాను.

మయేయ మసహాయేన
చరతా కామరూపిణా 75
దక్షిణా దిగను క్రాంతా
త్వ న్మార్గ మవిచక్షిణా

నీ ఉనికి తెలుసుకోడానికి బయలుదేరి ఏ సహాయమూ లేని వాడినై నేను దక్షిణ దిక్కుకి వచ్చి అక్కడనుంచి యిక్కడికి వచ్చాను. ఏ రూపం కావాలంటేఆరూపం నాకూ వస్తూంది. కనుక ఆ శక్తితో నీ దర్శనం చేసుకోవాలనే ఆశక్తితోఒక్కడనూ, యీలంకలో ప్రవేశింపగలిగాను

[వ ర్ష ం]

పట్టణ పాంతాలలో గృహ నిర్మాణ కార్యక్రమం

కాకినాడ, సెప్టెంబరు 18 : అద్దె కొనుగోలు ప్రాతిపదికపై ఆర్థికంగా సంపన్నులు కాని వారికి, తక్కువ, మధ్యతరగతి ఆదాయం కలవారికి గృహాలు ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను ఆంధ్రప్రదేశ్‌లో పరిశీలించడానికి తాము పర్యటిస్తున్నామని హౌసింగ్ పథకం అధ్యక్షుడు శ్రీ లోకనాథం చెప్పారు. కొట్లు, గోదాములు, కార్యాలయాలు నిర్మించే వాణిజ్య వాతావరణాన్ని ప్రోత్సహించే విషయం కూడా పరిశీలిస్తున్నారు.

కాకినాడ రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ రాజేంద్రరావుతోను, మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ డి. శ్రీనివాసరావుతోను, మునిసిపల్ ఇంజనీరు శ్రీ ఎస్. వి. రావుతోను, టవును ప్లానింగ్ అధికారి శ్రీ బసవేశ్వరరావుతోను సమాలోచనలు జరిపారు. భాస్కర్ కాలనీ, సాంబమూర్తినగర్ వద్ద గల ప్రాంతాన్ని సందర్శించారు. ఆ ప్రాంతాలకు మంచినీటి వసతిని సమకూర్చవలసిన అవసరాన్ని వివరించారు.

స్టాటేజీ, ఫిల్టర్ పాయింటులు తగినంతగా లేనందువల్ల మంచినీటి కరువు వేసవిలో ఏర్పడుతున్నదని మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ డి. శ్రీనివాసరావు చెప్పారు.

సముద్రతీరం రోడ్డును దర్శించి శ్రీ లోకనాథం శ్రీ రావును ప్రశంసించారు. తాము నిర్మించే గృహంలో పదిశాతం తక్కువ ఆదాయం గల ప్రభుత్వోద్యోగుల కోసం కేటాయిస్తామని, 15 శాతం రక్షణ సిబ్బందికి, 15 శాతం షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగలవారికి కేటాయిస్తామని చెప్పారు. లాటరీల ద్వారా కేటాయింపులు జరుగుతాయన్న 20 శాతం డబ్బు ముందు చెల్లించాలని మిగతా మొత్తం 20 సాలుసరి వాయిదాలలో చెల్లించవలసి ఉంటుందని చెప్పారు. విజయవాడ, రాజమండ్రిలలో స్థలాలు ఎన్నిక జరిగిందన్నారు.

(స్వ. వి)

శాంతియుతంగా సమస్యల పరిష్కారం

కాకినాడ, సెప్టెంబరు 18 : మరపడవల డ్రయివరులు, లస్కరులు సంఘం సర్వసభ్య సమావేశం శ్రీ మల్లాడిస్వామి అధ్యక్షతన జరిగింది.

ప్రభుత్వ విధానాల వల్ల మత్స్య పరిశ్రామికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమావేశంలో ప్రస్తావించారు. సమస్యలను సంఘటితశక్తితో శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కోరారు. శ్రీ మల్లాడిస్వామి, శ్రీ అవసరాల నాగరాజులు ప్రసంగించారు.

డా. శ్రీధర వెంకట్రామయ్య, కర్రి కృష్ణమూర్తి, పప్పు నాగరాజు, పాలెపు ధర్మరావు, ప్రభృతులు కూడా ప్రసంగించారు.

మత్స్య పారిశ్రామికుల పేటలలో చౌకదుకాణాలను ఏర్పాటు చేయాలని, డ్రయివరుల జీతం నెలకు రు 200గా పెంచాలని, కార్మిక చట్టం అమలు పరచాలని, రెండు వారములకు ఒక పర్యాయం శనివారం సెలవుగా ప్రకటించాలని కోరుతూ తీర్మానించారు.

విజయవాడ విద్యుత్ రైల్వే పథకానికి నిధుల కొరత

విజయవాడ, సెప్టెంబరు 18 : విజయవాడ మద్రాసు విద్యుత్ రైలుమార్గం అనుకున్న ప్రకారం 1976 మార్చి నాటికి పూర్తి అయ్యే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. లోగడ మంజూరైన మొత్తం నాలుగేళ్ల నన్న ఆందోళన చెందుతున్న సమయంలో కేటాయింపబడ్డ నిధులలో 10 శాతం కోత విధిస్తున్నారని వెల్లడి కావటంతో ప్రాజెక్టు అధికారులలో ఉత్సాహం నీళ్ళుగారిపోతున్నదని తెలిసింది.

1973—74 సంవత్సరం వ్యయానికి గాను ప్రాజెక్టు అధికారులు కోరిన మొత్తంలో మూడు వంతైనా మంజూరు కాలేదు. 5 కోట్ల రూపాయల వ్యయం కావలసి వుండగా కోటి అరవై లక్షల రూపాయలు మాత్రం మంజూరైనదట.

పైగా వచ్చే ఏడాదికూడా కోరినమొత్తంలో నాలుగవ వంతుమాత్రమే మంజూరు కావటం యీ విద్యుద్దీకరణ ప్రాజెక్టు కార్యరూపం దాల్చటానికి చాలా కాలం పట్టే ప్రమాదం ఏర్పడ్డది.

ఈ ప్రాజెక్టును యిప్పటికే రెండు ముక్కలు చేసి ఒక దక్షిణ మధ్య రైల్వేకిని, రెండోది దక్షిణ రైల్వేకి అప్పగించారు. ఇప్పుడు దీన్ని ఆర్థికి పొదుపు పేరిట, దశల వారీగ చేద్దామన్న యోచన గలదట. విజయవాడ నుంచి బిట్రగుంటకు, బిట్రగుంట నుంచి మద్రాసుకు రెండు అంచేలతో మాత్రమే యిది సాధ్యం కాగలదని సాంకేతిక జ్ఞానంలుంన్నారు. మొత్తం మీద యీ ప్రాజెక్టుకు అడుగడుగున పొంచిపొంచే కాన వస్తున్న తరుణంలో యిది ఆంధ్రదేశానికి ఉద్యోగావకాశాలు కల్పించే ప్రాజెక్టు అనుకోవటం భ్రమ మాత్రమేనని, యిక్కడ పరిశీలకులు ఆందోళన చెందుతున్నారు.

ఆకాశవ

మాతన నటనటులు కావలెను

సినీస్టార్లు భారీసంస్థకు మాతనటనటులు త్వరితరులందరూ కావలెను. వివరములకు మీఅడ్రసు కం20పైసల పోస్టుకవరువంపవలెను. ఎన్నికైన వారిని ఆంధ్రపత్రికలో ప్రకటించబడును. S.N.D.D.CO,(Regd)B O.ongole(AP)

విజయకృష్ణ సూపర్ బజార్

యూనిట్ ఆఫ్ వి. పి. పి. స్టోర్స్ లి,

విజయవాడ.

Re No. 5524/73 dt. 17-9.73

తేది 28—8—1973 న జారీ చేసిన టెండరు నోటీసుకు ఈ క్రింది సవరణలు చేయబడిన దరఖాస్తు ఫారాలు సీలువేసిన టెండర్లను విజయవాడలోనివిజయకృష్ణసూపర్ బజార్‌కు గాను ఈక్రింది పేర్కొన్న పనులకు ఈక్రింది సంతకపుదారులకి 22—9—1973 సా. 4 గంటలవరకు స్వీకరించబడును. టెండర్లను పబ్లిక్ బాక్సులో 22-9-73 సా. 4—30 గంటలకు తెలుపబడును.

పని పేరు:

ఐటం (1) విజయకృష్ణసూపర్‌బజార్ మరియు గోడవున్న యొక్క తలుపులు, కిటికీలు, రోలింగ్ షట్టర్లకు ఆమోదించిన రంగులో, 'అల్పాల్' లేదా సమానమైన సింథటిక్ ఎనామిల్ పెయింటు రెండు కోట్సు పెయింటింగ్ చేయుట. సుమారు 6000 చ. అడుగులు.

ఐటం నెం. (2) : విజయకృష్ణ సూపర్‌బజార్ వెలుపలివైపు ఆమోదించిన రంగులో స్నోపెమ్ రెండు కోట్సు పెయింటింగ్ చేయుట మరియు లోపలివైపు, సీలింగ్, బీమ్స్ వరైరాలతో సహా పూర్తిగా మెయిన్‌బిల్డింగ్ యావత్తును సుమారు 23000 చ. అడుగుల మేరకు అల్పాల్ ప్లాస్టిక్ ఎమల్షన్ పెయింటుతోగాని లేక సమానమైన ఆమోదించిన రంగులోగాని లేక డిస్టెంపర్ కాని రెండుకోట్సు పెయింటింగ్ చేయుట.

టెండరు ఫారమును ఎక్కడైనను స్థానికంగా పోస్టేజి రు. 3/—వి.పి.పి పార్సిలుకు వ్రాయండి. ఆమోదింపబడక పోతే ధర తిరిగి చెల్లించబడుతుంది.

BUNTY RADIOS B 23)

Durgiana, Amritsar.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

DEN/D/II / KZ / 41/73

తేది 14-8-73 కు సవరణ

కాజీపేట వద్ద 40 యూనిట్లు టైప్ I క్వార్టర్లు (డబుల్ స్టోరీడ్) నిర్మించుటకి టెండర్లు స్వీకరించు గడువు తేదీ: 28—9—1973 సా: 3 గంటల వరకు పొడిగించబడినది.

టెండర్లు తేది: 13—9—73కి బదులు 28—9—73 సా: 3—30 గంటలకు తెరువబడును.

డివిజనల్ ఇంజినీర్ (డబ్లిగ్) II

దక్షిణ మధ్య రైల్వే, కాజీపేట.

Pub 249/73-74

EMPLOYMENT NOTICE

A special qualifying oral test for the following posts will be held at the Collectors office. Guntur on 26-9-73 at 9-00 A.m. to select emergency candidates who have put in a minimum service of two years by 1—1—1973 with or without breaks and who are in service as on 14—9—1973.

Stewards, Assistant Stewards Cash Keepers, Librarians, Assistant Librarians, Clerks, Typists, Steno-Typists Linen keeper and Laundry supervisors.

Eligible candidates may send their applications in the prescribe form with attested copies of all their certificates so as to reach the undersigned on or before 3-9-1973

K. Jayabharath Reddy
District Collector
Guntur.

MACHINERY

"హోజీ" యంత్రములు ఇప్పుడు "పారంభపు వెల్లంపులేవట్ "యు: సాంకేతికమైన ఇతరహైర్ సర్వీస్ పద్ధతులమీదనూ లభించగలవు. వెల్డింగ్ (ట్రాన్స్‌ఫార్మర్లు,లేతరులు), పేంటింగ్ బాండుపేపిషములు (క్షేత్రమైన నవి వరమైన నవి) వేలాది సంఖ్యలో దక్షిణాఫ్రికాలో పనిచేస్తున్నాయి, 5 యేండ్ల హామీ పింటపేలిపరిచేయబడును Modi 28/: Post Office St Madras-1

రూ 15/- లలోనే రేడియో

నావల్ స్కీమ్ కింద మీరు బ్యాటరీ సెట్లతో మీచేతి పాకెట్ ట్రాన్సిస్టర్ పొందవచ్చు. పార్టులు జపాన్‌లో తయారుచేయబడినవి. వార్తలు, సంగీతం వినండి. ప్రపంచంలో ఎక్కడైనను స్థానికంగా పోస్టేజి రు. 3/—వి.పి.పి పార్సిలుకు వ్రాయండి. ఆమోదింపబడక పోతే ధర తిరిగి చెల్లించబడుతుంది.

BUNTY RADIOS B 23)

Durgiana, Amritsar.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ (జాతీయ రహదారులు)

చీఫ్ ఇంజనీరు వారి కార్యాలయము, హైదరాబాద్—500004

తేది 4—9—1973

చిలీ టెండరు నోటీసు నెం. 8/73

ఈ క్రింది సుదీర్ఘంచిన పనులకు సీలువేసిన టెండర్లు, ఆయా పనులకు ఎదురుగా చూపబడిన తరగతికి రిజిస్టరయిన కాంట్రాక్టరుల వద్దనుండి, పేరుపొందిన ఫారముల మీదుగా మరియు చీఫ్ ఇంజనీరువారి అనుమతి పొందిన కాంట్రాక్టరుల వద్దనుండియు, చీఫ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. (ఆర్ & బి) జాతీయ రహదారులు వారిచే తేది 17—10—73 మధ్యాహ్నము గం. 3.00 ల వరకు తీసికొనబడును. అదే రోజు మధ్యాహ్నము గం. 3.30 వి. లకు టెండర్లు తెరువబడును.

క్రమ నెం.	పని పేరు	ధరావతు సొమ్ము	రిజిస్టరైన ఇంజినీరు	సెక్యూరిటీ	పని పూర్తి చేయు కాలము	టెండరు సీలుతో కూడిన అర్జీలు కాంట్రాక్టరు
1.	జా. రా. 7, టి.పి.పి. రోడ్డు కి. మీ. 362.40 నుండి 395.00 (కర్నూలు, బెంగుళూరు సెక్షన్ మై 95.5 నుండి 115.5 వరకు వెడల్పు చేయుట (బలపరచుట మినహా)	రూ. 61,000	ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఆర్ & బి) జా.రా. గుత్తి	రు. 51.50	24 మాసములు	క్లాస్ I
2.	జా. రా. 7 టి. పి. రోడ్డు కి. మీ. 428.889 నుండి 445.09 (కర్నూల బెంగుళూరు సెక్షన్ మై 137 నుండి 147) వరకు వెడల్పు చేయుట (బలపరచుట మినహా)	19,700	డిటో	51.50	15 మాసములు	క్లాస్ II

టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు, చీఫ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. (ఆర్ & బి) జా.రా. హైదరాబాద్‌వారికి టెండరుఫారముల ఖరీదు "పి.డబ్ల్యు. III ఎ.ఆర్" ఖాతాకు పైన చూపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేర చెల్లించిన చలానాతో మరియు పైన చూపిన క్లాసులో కాంట్రాక్టరుగా రిజిస్టరయినట్లు ధృవపత్రము జతపరచి తి. 29—9—73 తేదీ మధ్యాహ్నము గం 5.00 లోపున చేరునట్లు పంపవలెను.

టెండరు ఫారములు తి. 9—10—73 నుండి 11—10—73 వరకు చీఫ్ ఇంజనీరు వారి కార్యాలయములో ఆఫీసు పని చేయు సమయములో లభ్యపడును. టెండరు ఫారముల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు లభ్యపడదు.

ఏ ఒక్క టెండరు లేక అన్ని టెండర్లు ఏ కారణము తెలుపకుండా తిరస్కరించు అధికారము చీఫ్ ఇంజనీరు వారు కలిగి యున్నారు.

టి. అచ్చుతరామయ్య,
చీఫ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. (ఆర్ & బి),
జాతీయ రహదారులు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

ఉద్యోగాలలో ఆంధ్ర, తెలంగాణా ప్రజలకు రక్షణలు: కేంద్ర ప్రభుత్వం కొత్త పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 : ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని నిర్ణీత ప్రాంతాలలో కొన్ని రకాల ప్రభుత్వోద్యోగాలకు, రాజ్యాంగంలోని యితర నిబంధనలతో నిమిత్తం లేకుండా నిర్ణీత కాలంపాటు నియామక అర్హతను నిర్దేశించేందుకు రాష్ట్రపతికి ఆదికాల మినహాయింపు విధానం రాజ్యాంగంలోని 371వ అధికరణాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. ఈ విషయంలో నిర్దేశించబడిన వ్యవధి 1980 కావచ్చునని అభిజ్ఞ వర్గాలవారు తెలుపుతున్నారు.

ప్రభుత్వోద్యోగాల విషయంలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజలకు చట్టబద్ధమైన హామీలు సమకూర్చేందుకు రాజ్యాంగంలోని 371వ అధికరణాన్ని కేంద్రం సవరిస్తున్నది. ప్రభుత్వోద్యోగాల విషయంలో ఉభయ ప్రాంతాల ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తే, ఆంధ్ర సమస్య పరిష్కార మవుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలవారు భావిస్తున్నారు.

ఆంధ్ర సమస్య పరిష్కార సూత్రానికి కేంద్ర ప్రభుత్వం తుదిరూపం యివ్వకపోయినప్పటికీ, రాష్ట్ర కాంగ్రెసులో వివిధ రకాల అభిప్రాయాలు గల వారితో చర్చల సందర్భంగా దేశీయాంగ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ చెప్పిన ఈ సూత్రపు స్థూల స్వరూపం యింత వరకు విస్తృతమైన ఆమోదం పొందింది. ప్రత్యేక తెలంగాణా మినహా మరేదీ తెలంగాణా ప్రజలను సంతృప్తి పర్చదని డాక్టర్ మర్రి న్నారెడ్డి ఒక్కరే గట్టిగా వాదిస్తున్నారు.

డాక్టర్ న్నారెడ్డి మొన్నటి సాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని సుమారు అర్ధగంటసేపు మాట్లాడారు. తమ తమ పార్టీల విషయంలో ఆంధ్ర, తెలంగాణా ప్రజల మధ్య గల అనుమానాల దృష్ట్యా వ్యత్యాసాలు మినహా మరేదీ ఆంధ్రప్రదేశ్‌లో ఆచరణ సాధ్యంకాదని ఆయన ప్రధానితో చెప్పినట్లు తెలుస్తున్నది. సమైక్య రాష్ట్రం కొనసాగితే ఆంధ్రుల దాష్టీకం ఏదో ఒకరూపంలో కొనసాగుతుందన్న భావం తెలంగాణా ప్రజలను ఎప్పటికీ వదలిపోదని ఆయన ప్రధానితో చెప్పారు. అలాగే తాము తెలంగాణా వారితో ఎంత ఉదారంగా, మంచిదానా వ్యవహరించినా తెలంగాణావారు తమను అనుమాన దృష్టితోనే చూస్తారన్నభావాన్ని ఆంధ్రులలో తొలగించడం కష్టమనిఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యానికిలోబడి ఆంధ్ర సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించాలని డాక్టర్ చెన్నారెడ్డికి ప్రధాని గట్టిగా చెప్పినట్లు తెలుస్తున్నది.

కేంద్రం ప్రతిపాదించిన సూత్రంపట్ల స్థానికేతర సంభాషణలో సుముఖత వ్యక్తం చేసిన ఆంధ్ర నేర్పాటువాదనాయకులు, ఆ సూత్రాన్ని నేర్పాటు వాదుల సర్వసభ్య సమావేశంలో చర్చించవలసిఉన్నందున బహిరంగంగా తమ అభిప్రాయాలు వెల్లడించడంలేదు. అయితే ఈ నేర్పాటువాద నాయకుల దోరణిని బట్టి చూస్తే ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి కేంద్రం సూత్రాన్ని ఆమోదించడం కష్టం కాక పోవచ్చు. సమితి సర్వసభ్య సమావేశం ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో జరగవచ్చు. అయితే ఏదైనా అనివార్య కారణంవల్ల నేర్పాటువాద నాయకులు ఢిల్లీ నుంచి హైదరాబాద్ బయలుదేరడం ఆలస్యమయితే సర్వసభ్య సమావేశం ఈ నెలాఖరున జరగవచ్చు.

ఇదిలా ఉండగా డాక్టర్ చెన్నారెడ్డి మినహా మిగిలిన ప్రత్యేక తెలంగాణా వాద నాయకులు కేంద్రం సూత్రాన్ని ఆమోదించడానికి తమ సంసిద్ధతను శ్రీ పంత్‌కు తెలియజేసినట్లు తెలుస్తున్నది. డాక్టర్ చెన్నారెడ్డితో ఈ సూత్రం గురించి కేంద్రం యింకా చర్చించలేదు.

మాజీ మంత్రులు శ్రీయుతులు వి. పురుషోత్తమరెడ్డి, రామచంద్రరావు కళ్యాణి, ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసు నేతల కార్యదర్శి, ప్రత్యేక తెలంగాణా నిర్మాణం చేసే ప్రశ్న లేదని కేంద్రం నిష్కర్షగా చెబుతున్నందున కేంద్రం సూత్రాన్ని ఆమోదించడం అవసరమని భావిస్తున్నారు. మాజీమంత్రి శ్రీ పొక్కారావు కూడా ఈసూత్రాన్ని హర్షంగా అంగీకరించినట్లు తెలుస్తున్నది.

రాజ్యాంగంలోని 371వ అధికరణం సవరణ శాసనాన్ని, సవరించే శాసనం క్రింద పూర్వపరిస్థితి ఉద్యోగాల వివరాలను దేశీయాంగశాఖ, న్యాయమంత్రిత్వశాఖ పరిశీలించాయి.

జిల్లా, డివిజన్ స్థాయిలో నిర్ణీత రకాల ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌ను విడివిడిగా జరపాలన్నది కేంద్ర ప్రతిపాదన. నాన్ గెజిటెడ్ ఉద్యోగాలన్నింటిని జిల్లాస్థాయి రిక్రూట్‌మెంట్ ద్వారా నింపవచ్చు. కొన్నిరకాల గజిటెడ్ ఉద్యోగాలకు డివిజనల్ స్థాయి రిక్రూట్‌మెంట్ జరగవచ్చు.

హైదరాబాద్‌లో నగర వ్యాప్త అధికార పరిధి గల వాటర్‌వర్క్స్, మునిసిపల్ కార్పొరేషన్, పోలీసుశాఖ మొదలైన వాటికి ఆంధ్ర తెలంగాణా ప్రజలకు సమాన అవకాశాలిచ్చి బహిరంగ పోటీ ద్వారా రిక్రూట్‌మెంట్ జరపవచ్చు. నగర వ్యాప్త అధికార పరిధిగల కార్యాలయాల్లో కూడా కొన్ని ఉద్యోగాలకు ఇతర జిల్లాల నుంచి డిప్యూటేషన్ మీద ఉద్యోగుల్ని తీసుకోవచ్చు.

అందరికీ ప్రవేశార్హత గల కొత్త విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో స్థాపించబడుతుంది. ప్రస్తుతం ఉన్న మూడు విశ్వవిద్యాలయాల వ్యవస్థలో మార్పు ఉండదు.

రాయలసీమ, తెలంగాణా, ఆంధ్రలోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రణాళిక బోర్డులు ఆర్థికాభివృద్ధి మండలాలు నెలకొల్పవచ్చు. ఈ బోర్డులో పనిని సమన్వయం పరిచేందుకు రాష్ట్ర స్థాయిలో ఎడిక్స్‌బోర్డును ఏర్పాటు చేయవచ్చు.

రెండు రైళ్ల ఢీ: 100 మంది మృతి

బంగాదేశ్‌లో సంఘటన

ఢాకా, సెప్టెంబరు 18: ఉత్తర బంగ్లాదేశ్‌లోని గెరోజంగంజ రైల్వేస్టేషన్‌లో రెండు రైళ్ళు ఢీకొనడంవల్ల వందమందికి పైగా మరణించినట్లు భావిస్తున్నారు. ఈ ప్రమాదం మొన్నరాత్రి జరిగింది.

ప్లాట్‌ఫారం వద్ద ఉన్న ఒక రైలును మరో రైలు ఢీకొన్నదనీ, వివరాలు తెలియలేదనీ రైల్వే అధికారులు చెప్పారు.

కొట్టాయం, సెప్టెంబరు 18: పళాయ్ సమీపంగూర్ మధ్య ఒక ప్రయాణీకుల బస్సు రోడ్డుపక్కన గోతిలోకి జారిపడడం వల్ల 42 మంది ప్రయాణికులు గాయపడ్డారు.

అన్ని రకాల ఆహార ధాన్యాల సేకరణ ధరలు హెచ్చింపు: ముఖ్యమంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: బియ్యం లక్ష్యం 400 లక్షల టన్నులు.

ఈ ఏడాది లక్షల టన్నుల లోను రాష్ట్రాలు కేంద్ర నిల్వలకు 29 లక్షల టన్నుల ధాన్యం పంపిస్తుంటుందని శ్రీ అహ్మద్ తెలియజేశారు.

గత ఏడాది 72—73 లో 370 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి కాగా, 73—74లో 420 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి కాగలదని అంచనా వేయబడిందని శ్రీ ఫక్రుద్దీన్ చెప్పారు. ఎర్రాలు బాగుండడం వల్లను సాగు భూమి పెరగడంవల్లను ఈ ఏడాది పంట అధికంగా ఉండగలదన్నారు.

సేకరణ విధానాన్ని ప్రస్తావించి, ధాన్యం, ముతకధాన్యాల గుత్త సేకరణ విధానాన్ని కొనసాగించమన్నట్లు మహారాష్ట్ర నిన్న సూచించిందన్నారు. పైస్సూరు రకాలబాగా లేవి ధాన్యం పట్ల సుముఖతను వ్యక్తం చేసింది. అయితే ఒక ఎకరం భూమి ఉన్న రైతులను యా శెమినుంచి మినహాయిస్తారు. 2 నుంచి 3 ఎకరాల వరకు భూమి గల వారినుంచి ఎకరానికి ఒక క్వింటాల్, 4 నుంచి 6 ఎకరాలవరకు ఉన్నవారి నుంచి ఎకరాకు 3 క్వింటాల్స్, 7 నుంచి 11 ఎకరాల వరకు గల వారినుంచి ఎకరాకు 6 క్వింటాల్స్, 11 ఎకరాలకు పైబడిన వారినుంచి ఎకరాకు 9 క్వింటాల్స్ సేకరించాలని మైసూరు సూచించింది.

రైస్ మిల్లుపై శెమినిపెంచాలని హర్యానా, పంజాబ్ సూచించాయి. మిల్లులు ఆడిన ధాన్యాల నిల్వలనుంచి ప్రస్తుతం 90వంతులకు సేకరిస్తున్నారు. ఈ రేటును 95 వంతులకు పెంచాలని వారు కోరారు. మిల్లుల పైన ఉత్పత్తి దారుల పైన శెమి విధించాలని మధ్యప్రదేశ్, యు. పి., ఇతర రాష్ట్రాలు కోరాయి.

ఆహార ధాన్యాల రవాణాపై ప్రస్తుతం ఉన్న మండలాల నిర్బంధాలను కొనసాగించాలని ముఖ్యమంత్రులు అంగీకరించారని శ్రీ ఫక్రుద్దీన్ తెలిపారు.

కొన్ని రాష్ట్రాలలో సొంత ఆహార సంస్థలు

కొన్ని రాష్ట్రాలు(మైసూరు, మధ్యప్రదేశ్, బీహార్, తమిళనాడు, పశ్చిమబెంగాల్) తమ సొంత ఆహార సంస్థలను ఏర్పాటు చేసికొనడానికి కేంద్రం తరపున తాము అంగీకరిస్తామని ఆయన చెప్పారు. ఈ రాష్ట్ర సంస్థలు ధాన్యాల సేకరణను పంపిణీని తమ ప్రాంతాలలోనే నిర్వహిస్తాయి.

కాని ఏ రాష్ట్రమైనా ఆహార సంస్థను ఏర్పాటు చేసి కొనడానికి రెండు షరతులను విధించినట్లు ఆయన చెప్పారు. ఒకటి— ఆ ఆహార సంస్థ కేంద్రవిధుల కు అర్హత కోసం ఖ్యాతి, రెండవది ఆ రాష్ట్రంలోని ధాన్య ఆహార సంస్థ ఉద్యోగులను రాష్ట్ర సంస్థలో తన ఉద్యోగంగా తీసికోవాలి.

వచ్చే రాబోయే పంట కాలంలో గోధుమ సేకరణ ధర కూడా ప్రస్తావనకు వచ్చింది. గోధుమ సేకరణ ధర క్వింటాల్‌కు రు. 95—100 మధ్య ఉండాలని గోధుమ పండే రాష్ట్రాల ముఖ్యమంత్రులు సూచించారు. ప్రస్తుత సేకరణ ధర క్వింటాల్ సాధారణం రు. 71, తెల గోధుమ రు. 76, మేలురకం రు. 82 ఈ ధరలు రు 80. రు 85 రు. 90 గా ఉండాలని వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణాయక సంఘం సూచించింది. గోధుమకు కూడా మద్దతు ధరను కేంద్రం త్వరలో ప్రకటించగలదనీ పంట కాలం దగ్గర పడినప్పుడు సేకరణ ధర ప్రకటించబడగలదని శ్రీ ఫక్రుద్దీన్ తెలిపారు.

చిలీ తిరుగుబాటుకు అమెరికాప్రోద్బలం: కాస్ట్రో విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 : చిలీలో జరిగిన "ఫాసిస్ట్ తిరుగుబాటును అమెరికా ప్రేరేపించింద"ని క్యూబా ప్రధాని డాక్టర్ కాస్ట్రో నిన్న ఆరోపించారు. చిలీ ప్రజలు కిమ్మత్తాస్తిగా పూరుకోరని "సైనిక నియంతృత్వ"పు దమనవిధాన ప్రతిఘటిస్తారని ఆశిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

హవానాయ్ నుంచి స్వదేశానికి తిరిగి వెడుతూ ఢిల్లీ విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగినప్పుడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, పదవీ భ్రష్టం చేయబడిన అలెండీ ప్రభుత్వాన్ని అంతర్జాతీయ ఋణాలు అందకుండా చేసిన అమెరికా చిలీ సాయుధ బలగాలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకున్నదని ఆయన విమర్శించారు.

చిలీలో నిర్వహిస్తున్న కొత్త ప్రభుత్వం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి పసుద్రంలో వెడుతున్న నౌకలపై జరుపుతున్న దాడులను భద్రతా మండలిలో ఖండించాలని ఐక్యరాజ్యసమితిలోని క్యూబా ప్రతినిధివర్గం సంకల్పించిందని ఆయన తెలిపారు.

భద్రతా మండలిలో అమెరికా పేరు చెప్పదలుచుకున్నారా అని అడగ్గా "చిలీ సైనిక ముఠా సృష్టికర్త అమెరికాయే"నని డాక్టర్ కాస్ట్రో వ్యాఖ్యానించారు.

డాక్టర్ కాస్ట్రో యిక్కడకు వచ్చినప్పుడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ దౌత్య ప్రతినిధులు స్వాగతమిచ్చారు.

ఆతర్వాత ఆయన శ్రీమతిగాంధి, శ్రీ స్వరణ్ సింగ్‌తో కలిసి ఢిల్లీలోని చారిత్రక ప్రదేశాలు గల స్థలాలను సందర్శించారు. ఎర్రకోటను, మొగల్ చక్రవర్తులు దర్బార్ నిర్వహించిన దివాన్—ఇ—ఆమ్, దివాన్—ఇ—ఖాస్ వద్ద ఆయన కొద్దిసేపు గడిపారు.

మ్రీంకోర్టు, ఇండియాగేట్, పార్లమెంట్‌హౌస్, సచివాలయం, రాష్ట్రపతి భవన్ మీదుగా ఆయన విమానాశ్రయానికి తిరిగి వచ్చారు.

కీర్తిశేషులయిన చిలీ అధ్యక్షుడు అలెండీ జోహార్లర్పిస్తూ ఆయన వీర మరణం పొందారని డాక్టర్ కాస్ట్రో పేర్కొన్నారు. లొంగిపోవలసిందని ఆయనను చాలాసార్లు కోరడం జరిగిందని అలెండీ తిరస్కరించారని డాక్టర్ కాస్ట్రో అన్నారు. ఆనుకోని పరిణామాలు సంభవించిన సమయంలో కూడా అధ్యక్ష భవనంలోని మహిళలు, పిల్లలను, తమ సహచరులలో కొందరిని రక్షించడానికి ఆయన చర్యలు గైకొన్నారని డాక్టర్ కాస్ట్రో చెప్పారు.

క్యూబా రాయబార కార్యాలయాన్ని స్వాధిన పర్చుకోవడానికి చిలీ కొత్త పాలకులు యత్నాలను ఖండిస్తూ, వాటిని తిప్పి కొట్టడం జరిగిందని, "మా రాయబార కార్యాలయాన్ని స్వాధినపర్చు కోవడం అంతర్జాతీకకాద"ని ఆయన అన్నారు.

అస్సాం, కేరళచే బియ్యం వాణిజ్యం స్వాధీనం

ఈ పంటకాలంనుంచి బియ్యం టోకు వాణిజ్యాన్ని అస్సాం, కేరళ ప్రభుత్వాలు స్వాధీనం చేసికోనున్నాయనీ ఈ విషయాన్ని నిన్న సమావేశంలో ఆ రాష్ట్రాల తరపున చెప్పారని శ్రీ అహ్మద్ వెల్లడించారు.

73—74 లో అన్ని రాష్ట్రాలు కలిసి 50లక్షల టన్నుల బియ్యం సేకరణను నిన్నటి సమావేశంలో లక్ష్యంగా నిర్ణయించినట్లుగా కూడా ఆయన తెలిపారు. గత ఏడాది సేకరణ లక్ష్యం 40 లక్షల టన్నులు.

సేకరణ ధర క్వింటాల్ రు. 56. వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణాయక సంఘం 73—74 కు ఈ సేకరణ ధర క్వింటాల్ రు. 63 గా ఉండాలని సిఫార్సు చేసింది. కాని గత జూన్ 14 న జరిగిన సమావేశంలో ఈ రు. 63 ఎద్దుతు ధరగా ఉండాలని ముఖ్యమంత్రులు, ఆహారమంత్రులు అంగీకరించారు.

ముతక ధాన్యాల సేకరణ ధరలను కూడా పెంచాలని ముఖ్యమంత్రులు నిన్న సమావేశంలో సూచించినట్లు శ్రీ అహ్మద్ వెల్లడించారు. జొన్నల ధర రు. 66 నుంచి 75 వరకు, సజ్జల ధర రు. 70 నుంచి 80 వరకు, మొక్కజొన్నధరలు. 70నుంచి 75 వరకు పెంచాలని సూచనలు వచ్చాయి కాని సజ్జలు, మొక్కజొన్న ధరలు క్వింటాలు రు.85గా ఉండాలని హర్యానా సూచించింది.

ఈ సూచనలను భృష్టీలో పెట్టుకుని ధాన్యం, బియ్యం, ముతక ధాన్యాల సేకరణ ధరలపై కేంద్రం త్వరలోనే నిర్ణయాలు తీసుకోగలదని ఆయన చెప్పారు.

CENTRAL WAREHOUSING CORPORATION

స్టోరేజి అవసరాలకు సెంట్రల్ వేర్ హౌస్‌లను సంప్రదించండి.

టెండరు నోటీసు

భారతప్రభుత్వ యాజమాన్య సంస్థ అయినటువంటి సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌చే ఒంగోలు వద్ద (ఆంధ్రప్రదేశ్) గల సెంట్రల్ వేర్ హౌస్ నందు వివిధ కిపాటిటర్లకుచెందిన ఆహారధాన్యాలు, రసాయనిక ఎరువులు, వగైరా సరుకులు పాండ్లింగు మరియు రవాణాచేయు పనులకు రెండుసంవత్సరములకాలము కాంట్రాక్టర్లుగానియమించుటకుగాను పర్సెంటేజి రేటులో సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. రు. 10(పది పరూపాయలు మాత్రం) నగదుగా చెల్లించి (తిరిగి యివ్వబడదు) ఒంగోలు సెంట్రల్ వేర్ హౌస్ ఇన్‌చార్జి ఆఫీసరు నుండి టెండరు ఫారములను యితర వివరములను పొందవచ్చును. టెండరు ఫారముల అమ్మకము 21—9—1973న ప్రారంభమై 5—10—1973 వరకు విక్రయింపబడును. సార్వైస్సీ వర్టిఫికెటు జతపరచి, టెండర్లను సీలువేసిన కవర్లయందుంచి, కవరు మీద పని పేరు వ్రాసిన, టెండరు కవర్లను ఇన్‌చార్జి ఆఫ్ సెంట్రల్ వేర్ హౌస్, ఒంగోలువారు 8—10—1973 సాయంకాలం 3 గంటల వరకు సీకరించెదరు. పిదప కవర్లను అదే రోజు తన కార్యాలయములో సాయంకాలం 3—30 గంటలకు పోజరంగల టెండరర్ల సమక్షమున తెరచెదరు.

పి. గేశ్వరరావు,
రీజినల్ డైరెక్టర్

బ్రహ్మవ్యాధి పీడితులకు గమనిక

చితకూడ ఆస్త్మ మూలిక

ఆస్త్మా, దగ్గు వూపిరాడక పోవడం వంటి రోగములు 11—10—73తేదీ తెండుపిర్లపినాడుపాలలో మూలికను పేపిస్తే పరుగుగురు.ఇంగీషులో వ్రాయండి

D ma Haran Ashram
P.O Chitrak ot, U.P.210204

ది కోయంబుత్తూరు సైకిల్ రిక్షా వ్యాన్లు కో ఆపరేటివు సొసైటీ లిమిటెడ్

కోయంబుత్తూరు

టెండరు నోటీసు

మా సొసైటీకు కావలసిన 15 గూడు రిక్షాలకు లనుభవమున్నవారి పనివారల నుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. సంతసిద్ధమానులో పన్నెండు చేయబడును. ప్రతిరు టెండరు ఫారములు ఆఫీసులో పొంది వలయును. పై నుదహరించిన సీలువేసిన టెండర్లు 22—9—73 సా: 4 గంటలోపు డిప్యూటీ కో—ఆపరేటివు రిజిస్ట్రారు తోలి వారికి చేరవలయును. తరువాత చేరు టెండర్లు అంగీకరించబడవు. ఏ టెండరునైనను నిరాకరించు హక్కు మాకు కలదు.

కుంపటి రామయ్య,
ప్రెసిడెంటు.

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సా విరేచనముతో చికిత్సను పొందండి —శస్త్రచికిత్స అవసరములేదు!

Sensons-2161-TEL

మీ తలనొప్పులు అన్నీ మటుమాయమవుతాయి



ఒకే ఒక సారిడన్‌తో

ఒకే ఒక్క సారిడన్ వాస్తవాని పోగొట్టును, పేదరేర్పును, నవోత్సాహమును కలిగించును.

రోస్ వారి ఒక వాణ్యమైన తయారు

శ్రేష్ఠమైన మిఠాయి గురించి పిల్లల నడగండి

న్యూట్రిన్ గురించి ఏ పిల్లలనైనా అడగండి

న్యూట్రిన్ మిఠాయి పసందు, సర్వత్ర ఒక విందు. కాఫీ టాఫీలు, కోకోనట్ బాన్ బాన్‌లు, ఫ్రూట్ బాన్ బాన్‌లు, ఆరెంజ్ క్యాండీలు, ఫ్రూట్ నౌగాట్లు మరెన్నో నవరసపూరితమైన మిఠాయిలు.

nutrine

పిల్లలు మిఠాయిలను పరుపూరింపవిందు!

న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, పెంపువేర్ రోడ్, నిజామాబాద్ (ఆం. ప్ర.)

విద్యకన్నా సభ్యతా సంస్కారాలు అవసరమని
అలంకారాలకన్నా ఆత్మసౌందర్యం ముఖ్యమని
చాటి చెప్పిన సంచలన చిత్రం!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

పట్టాభిరాణి

వీరం

నిర్మాత
ఏ.వి.సుబ్బారావు
దర్శకత్వం:
కె.ప్రత్యగాత్మ
సంగీతం: తాతినేని చలపతిరావు
నవయుగ

(బిక్షాశి నార్తు ఇండియా, విశాఖపట్నం బర్మాలిపాట్రి (ఎక్స్ అలిజ్)

ఆదరము మరియు అభిమానము చూపే కళకళలాడే ముఖములు.

మీరు ఎన్నో బోట్లకు విమాన ప్రయాణము చేస్తారు.
కాని విమాన ప్రయాణములో ఎన్నో హంగులు ఉండాలి. దర్జాగా, సౌఖ్యముగా, మరియు కళకళలాడే ముఖములుగల వారితో ప్రయాణము ఎంత బాగుంటుంది!

మీరు ఎదురుచూసే ఆ ఆతర అభిమానములు చూపే కళకళలాడే ముఖము మీకు ఎయిర్-ఇండియాతో కనపడుతుంది. మీ భాషను మాట్లాడే, మీకు అలవాటైన ఆహారము పెట్టే, మీవలె మీ సంస్కృతిని ప్రతిబింబించే ముఖము. మిమ్మల్ని పూర్తిగా అర్థము చేసుకొనే ముఖము.. అదే మా ఎయిర్ హోస్టెస్ ముఖము.

ఆమెను గురించి యిలా అని విపరించి చెప్పలేము; అవును, మీకు అర్థము అవదు కాని మీతో అనుభవిస్తారు; మీరు ముఖాముఖి పోగడలేరు కా మీ మనస్సులో కృతజ్ఞత తెలుపుతారు; ఉదాహరణకు, ఆమె మీకు నవ్వినా భోజనము పెట్టినపుడు, లేక మీ అవసరమును గ్రహించి యింకో కలగడ్డ యిచ్చినపుడు, లేక మీ మనస్సును కనిపెట్టి యింకో కప్పు టీ యిచ్చినపుడు, సువాసన వేసే తువ్వాలను యిచ్చినపుడు, లేక పిల్లలను ఆడించినపుడు, యింతెందుకు, మీ సిగరెట్టును వెలిగించినపుడు మీలో కలిగే అనుభవము!

మా ఎయిర్ హోస్టెస్ మమ్మల్ని ఏ ఇతర ఎయిర్ లైను చూడనేనంత ఆదరాభిమానములతో చూస్తుంది.

మీరు వచ్చేసారి విమాన ప్రయాణము చేస్తే, ఎయిర్-ఇండియాలో ప్రయాణము చేయండి—మీ దేశపు ఎయిర్ లైను. ఎయిర్-ఇండియాకు భారతీయుల గొప్పదనము తెలియును. భారతీయుల పద్ధతులు, వారు కోరే సౌకర్యముల తీరు తెన్నులు బాగా తెలియును. ముఖములు ఎల్లప్పుడూ చిరునవ్వుతో ఉండుటకు ఏమేమి చేయాలో ఎయిర్-ఇండియాకు తెలియును!

మీ జీవిత నౌకలో సేయబడుగా సంతరండ

ఎయిర్-ఇండియాతో

Air 6170

మీ ఆదర అభిమానములతో ఆభివృద్ధిగాంచిన
మీ ఏపులుఘోకంపెనీ
షోరూములకు దయచేయండి

నేడే చూడండి!
వాణీరా కంబైన్స్
రాముడే దేవుడు
నిర్మాత: ఎం.ఎల్. ప్రసాద్
దర్శకత్వం: ఎం.ఎల్. విశ్వేశ్వరరావు
సంగీతం: ఎస్.పి.కోదండపాణి
రచన: ఎం.కె.రాధ
ఎక్స్ ఏలింపు

విజయవాడ ... మారుతి
గుంటూరు ... జ్యోతి

తప్పక చూడండి!
పటమట ... శ్రీ దుర్గా మహాల్ లో
190 వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తాత-మనవడు
నిర్మాత: కె.రాఘవ
కథ, మాటలు, స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
వాసరి నాగేశ్వరరావు
తారకరామ రిలీజ్

GUARANTEED ELECTRICAL SWITCHES
ANCHOR

సెప్టెంబరు 28 విడుదల!
భరణి పిక్చర్స్
విచిత్ర వివాహం
నిర్మాత: కీ.శే. ఉండ్రుగంటి భానుమతీరామకృష్ణ
సకలరంగ ప్రవీణ
పద్మశ్రీ భానుమతి
వికోదాన్ని, విజ్ఞానాన్ని
సంగీతంతో మేళవించి
అందించిన
నవ్వుల జల్లులు!
నవయుగ

మూడు గంటలలోపు ప్రపంచ పర్యటన!
పాస్‌పోర్టు గాడవలు... విదేశీ కరెన్సీ అక్కర్లేకుండా... కుటుంబ సమేతంగా ప్రపంచ పర్యటనకై వెళ్ళండి! చూడండి...
రాజశ్రీ పిక్చర్స్ సమర్పించు
ఎం.జి.ఆర్. పిక్చర్స్ వారి
లోకం చుట్టిన వీరుడు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం:
ఎం.జి.ఆర్
రాజశ్రీ రిలీజ్



ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమి
తెలుగు నాటకోత్సవం
1973 అక్టోబరు 4 నుండి 7 వ తేదీవరకు
రవీంద్ర భారతి హైదరాబాదు
8 నాటకాలు 8 నాటికలు ప్రదర్శింపబడతాయి
ప్రాథమిక పరిశీలనానంతరము
నాటక, నాటికలు యెన్నిక చేయబడినవి.
సీజన్ టిక్కెట్ల రేటు— రు. 15 రు. 10. రు. 5.
రు. 15, రు. 10 టిక్కెట్లకు సీట్లు రిజర్వు చేయబడును.

టిక్కెట్లు లభించుచోటు.
ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమి.
కళాభవన్, సైఫాబాద్
హైదరాబాద్- 500004.

కె ఆర్ నరసింహన,
స్పెషల్ ఆఫీసర్
ఆంధ్రప్రదేశ్ సంగీత
నాటక అకాడెమి.

నిత్యనూతన నటుడు, నటబిరంబీవి
శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారి
50వ జన్మదిన కానుకగా 50 థియేటర్లలో
చిత్రకల్పన సమర్పించు
అందాలరాముడు
ఈస్ట్‌మన్ కలర్
శనివారం
ఈ బిగువకేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ	అప్సర (ఎ.సి.), లీలామహల్
గుంటూరు	కృష్ణమహల్, లిబర్టీ థియేటర్
విశాఖపట్నము	అలంకార్ థియేటర్, రాజేశ్వరి కళామందిర్
రాజమండ్రి	శ్యామల టాకీస్, అప్సర థియేటర్
కాకినాడ	విజై టాకీస్, పద్మనాభ టాకీస్
నెల్లూరు	కనకమహల్, శ్రీనివాసమహల్
తెనాలి	అలంకార్ టాకీస్, రామకృష్ణా టాకీస్
విజయనగరము	శ్రీకృష్ణ సినిమా, లక్ష్మీ సరస్వతీ టాకీస్
ఏలూరు	శ్రీరమా మహల్, విశ్వశాంతి థియేటర్
భీమవరం	పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్, వెంకట్రామ టాకీస్
మచిలీపట్నం	నటరాజ్ పిక్చర్ ప్యాలెస్, వెంకటేశ్వర టాకీస్
గుడివాడ	నీలా మహల్, శరత్ టాకీస్
తణుకు	నరేంద్ర చిత్రమందిర్, వెంకట్రామయ్య టాకీస్
ఒంగోలు	శ్రీరామ్ పిక్చర్ ప్యాలెస్, జయరామ్ టాకీస్
శ్రీకాకుళం	సూర్యమహల్
అనకాపల్లి	రాజా పిక్చర్ ప్యాలెస్
అమలాపురం	లీలామహల్
తాడేపల్లిగూడెం	విజయ టాకీస్
చీరాల	గోపాలకృష్ణ టాకీస్
పాలకొల్లు	రత్నం టాకీస్
పుయ్యూరు	సాయిమహల్
హైదరాబాద్	వెంకటేశ (ఎ.సి.), శ్యామ్
సికింద్రాబాద్	రాజేశ్వర్
వరంగల్	నవీన్ థియేటర్
ఖమ్మం	అంబే పిక్చర్ ప్యాలెస్
నిజామాబాద్	రమేష్ టాకీస్
తిరుపతి	వి.వి. మహల్, జ్యోతి టాకీస్
కర్నూలు	నవరంగ్ థియేటర్, అలంకార్ థియేటర్
అనంతపురం	నీలం థియేటర్, శ్రీకంఠం
కడప	వెంకటేశ్వర టాకీస్
బళ్ళారి	మోతి థియేటర్
నంద్యాల	ప్రతాప్ టాకీస్

కథ: ముళ్ళపూడి వెంకటరమణ సంగీతం: కె.వి. మహదేవన్ మాటలు: వి.ఎస్.ఆర్. స్వామి నిర్మాత: ఎన్.ఎస్. మూర్తి దర్శకుడు: బాపు

ఎక్స్ ఏలింపు

నేటిరాత్రి 9-30 గం.లకు విజయవాడ(బి) హైదరాబాద్(బి) కేంద్రములలో అందాలరాముడు చిత్రంపై ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి